PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 11-6-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 69 6 పుటలు వెల 16 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

| (ఆదివారం సంచికతో సహా) | ఏజంటుద్వారా రూ. పై. | పోస్టుద్వారా రూ. పై |
|---|---|---|
| సంవత్సరం చందా ... | 58-00 | 66-00 |
| అర్ధ సంవత్సరం చందా ... | 29-00 | 33-00 |
| 3 నెలల చందా ... | 14-50 | 16-50 |
| నెల చందా ... | 4-88 | 5-60 |

గమనిక: — సొమ్ము ముందుగా చెల్లించిన వారికే పై చందా రేట్లు వర్తించును.

సాధన అమ్మా
అదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ఢాకా
17/A




# రాష్ట్రంలో తిరిగి ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం తహతహ

## ఢిల్లీనుంచి తిరిగి రాగానే రాజమల్లు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: చారిత్రికంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ప్రజలు భాష, సంస్కృతికి సంబంధ బాంధవ్యాల ద్వారా కలిసి ఉన్నారనీ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతకాంగ్రెసు ప్రత్యేకవాదుల సమన్వయ సంఘం తమ తీర్మానంలో ఉదహరించడం సుబోదయమనీ, ఈ సంగతిని ఢిల్లీలోని నాయకులు స్పష్టంగా గుర్తించారనీ ఇప్పుడు ఉన్నటువంటి విభేదాలు మరుపోయి పరిష్కారాన్ని సాధించడం దుర్లభం కాదనీ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ కోదాటి రాజమల్లు ఈ వేళ బషీర్‌బాగ్‌లోని తమ నివాసంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ రాజమల్లు ఇలా అన్నారు: మనమంతా రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం మళ్లీ రావాలని ఎంత తహతహలాడుతున్నామో కేంద్ర నాయకత్వం కూడా అంతకన్నా ఏ విధంగాను తక్కువ ఆతృతతో లేదు. మన రాష్ట్రాన్ని ఎదుర్కొన్న సమస్యకు ముఖ్యంగా కాంగ్రెసు వాదులు ఒక తృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనలేక పోయినందువల్లనే మన రాష్ట్రములో రాష్ట్రపతి పరిపాలన విధించబడింది. మనలో ఉండే విభేదాలేవో స్పష్టంగా తెలుసుకుని మనం ఏ విధంగా ఒక తాటి మీదకు రావచ్చునో మనకు సలహా సంప్రదలిచ్చి మనకు సరియైన దారి చూపడానికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం సిద్ధంగా ఉన్నది. అయితే మనకు మనం పరిపాలించుకోగలము. అనే మన అర్హతను, యోగ్యతను గుర్తించి పనుకోవలసిన భారం మటుకు మనస్థితే ఉన్నదని చెప్పక తప్పదు.

"పరిష్కారాన్ని అన్వేషించడంలో యే మాత్రం ఆలస్యం జరిగినా అది కేంద్రం యొక్క తప్పు ఎన్నటికీ కానేరదు: మన చేతకానితనం క్రింద లెక్క అవుతుంది. ఈమధ్యన కొందరు మిత్రులు చేసిన ప్రకటనలు, వెల్లడించిన అభిప్రాయాలు చూస్తూ ఉంటే వారికి వివేకోదయం అవుతున్నట్లు గోచరిస్తున్నది. ఉద్రేకానికి కారకమైనటువంటి ప్రతి ఏర్పాటును మనం కూకటివేళ్లతో పెలగించిన నాడే ఇతర రాష్ట్రాలవలె మన రాష్ట్రం కూడా అభ్యుదయ పంథాన పోగలదు. ఆ ఏర్పాట్లు ఉన్నంతి కాలం ప్రజల యొక్క దృష్టి వక్రమార్గంలోకి పోవడం తథ్యం. నామమాత్రమైన రక్షణలకన్న మనయొక్క సౌభాగ్యంయావత్తు సమన్వయైనఅభివృద్ధిలో ఉన్నదనే మాటను నేను పునశ్చరణ చేస్తున్నాను. మేము చెప్పిన పథకం ప్రకారం వస్తే పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగి బ్రహ్మాండమైన పథకాలు అమలు కాగలవు: అప్పుడే ఇతర ప్రాంతాలతో తెలంగాణా సమాన స్థాయికి రాగలదు:

"ఈ మధ్యనే నా దగ్గరకు కొందరు తాపీ పనివారు, ఇతరులువచ్చి రాష్ట్రంలో ఏర్పడిన ప్రతిష్టంభనవల్ల సిమెంటు కొరతవల్ల గృహ నిర్మాణం కార్యక్రమాలన్ని ఆగిపోయాయని, వేలాదిమంది పనులులేక వస్తు వడుకోవలసి వస్తోందని మొరపెట్టుకున్నారు. అందువల్ల పరిస్థితిని మనమంతా గమనించాలి. మరల కార్యక్రమాలన్ని యథాప్రకారం జరగడానికి ఆర్థికాభివృద్ధి దిగ్విజయంగా జరగడానికి మనం అనువైన వాతావరణాన్ని కల్పించాలి."

——:o:——

న్యూఢిల్లీ, జూన్ 10 : రక్షణశాఖ ఆవరణలో అనుమానించదగిన వరిస్థితులతో తిరుగుతున్న ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు.

## గుజరాత్‌లో కాంగ్రెస్ తగాదాలు

### తమిళనాడు గవర్నర్ ద్వారా రాజీకి యత్నం

న్యూఢిల్లీ, జూన్ 10 : గుజరాత్ కాంగ్రెస్‌లోని ఉభయవర్గాల మధ్య సామరస్య సాధనకు తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రయత్నించగలరని తెలుస్తున్నది.

# పేషరతు రాష్ట్రానికి ఆంధ్ర సభ్యుల సుముఖత : తెలంగాణావారి చీలిక

## శ్రీ పంత్ రాక సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ్యుల సమాలోచనల సరళి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10

కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్ ఇక్కడికి రావడం ఆంధ్ర సమస్య విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కారంలో ఒక నాందీ ప్రస్తావన కాగలదని, వారి రాక ఫలితం లాభం టుందో చేచిచూడాలని రాజకీయ వర్గాలవారు కుతూహలంతో ఎదురు చూస్తున్నారు.

శ్రీ పంత్ రాక సందర్భంలో ఆంధ్రప్రాంతం ప్రజా ప్రతినిధులు ఇక్కడ కొనసాగిస్తున్న సమాలోచనల సరళిని బట్టిచూస్తే మొత్తం మీద పేషరతు రాష్ట్రం కొనసాగడానికి స్థూలంగా సుముఖత కానవస్తున్నదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని తెలంగాణా ప్రజా ప్రతినిధులలో మాత్రం ఇందుకు అనువైన ఏకాభిప్రాయం కలదన్న సూచనలు కనిపించడంలేదు.

ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు ఢిల్లీలో కేంద్ర నాయకులను కలుసుకుని ఆంధ్ర సమస్య పరిష్కారానికి ఒక పథకాన్ని అందజేసి, ఈ వేళ తిన్నగా బేగంపేటలోని శ్రీ జలగం వెంగళరావు బసకు వెళ్లారు. ఢిల్లీలో నాయకులతో తాము జరిపిన సంప్రదింపుల గూర్చి వారికి ఎరుకపరిచారు. తరువాత ఆయన ఆస్పత్రిలో ఉన్న మాజీ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజును కలుసుకుని మాట్లాడారు.

శ్రీ రాజమల్లు బషీర్‌బాగ్‌లోని తమ బసలో మాజీమంత్రి శ్రీ పి. నరసారెడ్డి, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ ముసిపీర్‌షా శ్రీ అక్కిరాజు వాసుదేవరావులతో మాట్లాడారు. సాయంత్రం 5 గంటలకు వెంగళరావు, రాజమల్లు వర్గం బేగంపేటలోని వారి నివాసంలో సమావేశమై, సమస్య పరిష్కారానికి శ్రీ పంత్ దగ్గర తాము అవలంబించవలసిన వైఖరిని గురించి మాట్లాడుతారు. ఆ సమావేశానికి శ్రీ హయగ్రీవాచారి, శ్రీ నరసారెడ్డి, శ్రీ ప్రభాకరరెడ్డి ప్రభృతులు హాజరవుతారు.

మాజీ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి బేగంపేట నివాసంలో మాజీ మంత్రులు శ్రీ సిద్ధారెడ్డి, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ పురుషోత్తమరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ జైపాల్ రెడ్డి ప్రభృతులు సమావేశమై, శ్రీ పంత్ రాక సందర్భంలో తాము అవలంబించవలసిన వైఖరిని గురించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ మంత్రి డా. చెన్నారెడ్డి తమ తమ అనుచరులతో రేపు పంత్ దగ్గర అనుసరించవలసిన విషయాలను గురించి సంప్రదింపులు జరిపారు.

### రాజమల్లు — వెంగళరావు వర్గం వైఖరి

శ్రీ రాజమల్లు— వెంగళరావు వర్గం నిర్బంధమైన సమైక్యత అని చెప్పినా ప్రాంతీయ సంఘం స్థానే రాష్ట్ర మంతటికీ అభివృద్ధి మండలి, ముల్కీ నిబంధనలస్థానే మండలాలవారీ స్థానికులకు ఉద్యోగాల ఏర్పాటు చెప్పినందువల్ల ఉభయ ప్రాంతాలకు న్యాయం జరుగగలదనే భావంతో ఉన్నారు. రాజధానిని స్వేచ్ఛా మండలం చేయాలని కూడా చెబుతున్నారు:

### పి. వి. వర్గం

రాజధానిని స్వేచ్ఛా మండలం చేసే వరకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులైన శ్రీ రాజారాం ప్రభృతులతోనుకూలంగాఉన్నా, ప్రాంతీయసంఘాన్ని ఎత్తివేయడానికి అంత సుముఖంగాలేరు. ఉద్యోగాలు, విద్యా మందిరాలప్రవేశాలు వాటి పరిధి నుంచి తీసివేస్తే ఏ ప్రాంతానికాప్రాంతంలో ఒక అభివృద్ధిమండలి పెట్టుకోవచ్చని గూడా వారు చెబుతున్నారు: తెలంగాణాలో రాబోయే పదేళ్లలో తెలంగాణా వాటాకు రావలసిన ఉద్యోగాలన్నీ తేల్చి, వారికి న్యాయం జరగాలని కూడా కోరుతున్నారు.

### డా. చెన్నారెడ్డి వైఖరి

డా: చెన్నారెడ్డి వర్గం మటుకు వెంటనే ప్రజాప్రభుత్వం పెట్టాలనీ, నాయకత్వం సమస్య పార్టీకి వదిలి పెట్టాలనీ ఉన్న ఏర్పాట్లే ఒక ఏడాది పాటు కొనసాగించాలనీ ఒక యేడాది అయ్యాక విభజన సమస్యపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాలనీ కోరుతున్నారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘం వారు తమ ధ్యేయం ప్రత్యేక రాష్ట్రమేనని చెబుతున్నా, నిర్బంధమైన రాష్ట్రంవిషయములో ప్రజలకు ఆమోదకరమైతే సర్దుబాటు కావాలనే దోరణిలో ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు నాయకులు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ ఎం. ఆర్. అప్పారావు మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో వర్గల నిమిత్తం ఈ వేళ బయలుదేరి కోయిలకుంట్ల వెడుతున్నారు. తిరిగి రేపు రాజధానికి వస్తారు.

నిర్బంధమైన రాష్ట్రం ఏర్పాటు గాక పోతే విభజనకు ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు లంగీకరిస్తారా లని మాజీ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు అడుగుతున్నారు. మొదట పంచసూత్ర పథకాన్ని పట్టుకొని వేళ్లాడి, తప్పుడు నిర్బంధం దగ్గరకు వారు వచ్చారని శ్రీ నాయుడు విమర్శించారు. మొదటిలోనే వారు ఈ ఈ మాట అనివుంటే వ్యవహారం విభజనదాకా వచ్చేది కాదన్నారు. సమన్వయ సంఘం ఆమోదించిన విభజన తీర్మానాన్ని తాము ఆమోదిస్తున్నామన్నారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గమైతే నిర్బంధమైన రాష్ట్రమో లేక పోతే విభజన అనే దోరణిలోనే వున్నది. ఈ నాలుగు వర్గాలలో వున్న కొందరు వ్యక్తులు బాహ్యంగా వారి వర్గ అభిప్రాయాలను వెల్లడిస్తున్నా లోపాయికారీగా వన్నిహిత పరిచయం, ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడం చేస్తూనే వున్నారు. కొన్నిఅంశాలపై నరసింహారావు, చెన్నారెడ్డి, బ్రహ్మానందరెడ్డి వర్గాలలో వారు కొందరు వ్యక్తులు ఏకాభిప్రాయం కలిగి వున్నారు.

రేపు పంత్ అన్ని వర్గాలతోను సంప్రతింపులు జరిపి, అందరికీ ఆమోదయోగ్యమయినటువంటి అంశాలేవో పరిశీలించిఆమోదయోగ్యం కాని విషయాలలో వారిఅభిప్రాయాలు తెలుసుకుంటారు. ప్రతిపక్షాలైతే రాష్ట్ర విభజన తప్ప వేరే పరిష్కారమే లేదనే దోరణిలోనే ఉన్నారు. ఈ అయిదు తరహాలవర్గాల పక్షాన విద్యార్థి బృందాలను శ్రీ పంత్ దగ్గరకు పంపించే సన్నాహాలలో ఉన్నారు. శ్రీ పంత్ రాక నిశ్చలంగా ఉన్నటువంటి సరస్సులో కదలిక తెచ్చినట్టు కనిపించినా, ఎంతవరకు వారు తమను ఒడ్డుకు చేర్చగలరనేటువంటి అనుమానం ఎవరికి మటుకు వారికే ఉన్నది. రాష్ట్రపతి పరిపాలన పోవాలని— తమ వర్గానికి ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో పైచేయి కావాలనికాంగ్రెస్ వారంతాకోరుతున్నారు. ప్రతిపక్షాలలో కొన్ని శాసన సభను రద్దుచేసి, ఈ సమస్యపై ఎన్నికలు జరపాలని కోరుతున్నారు. ఆంధ్ర సమస్య విషయంలో శ్రీ పంత్ రాక ప్రతిష్టంభన పరిష్కారంలో ఒక నాందీ ప్రస్తావనే కాగలదని, వారి రాకయొక్క ఫలితం ఎల్లా ఉంటుందో చేచి చూడాలని రాజకీయ వర్గాలవారు కుతూహలంతో ఎదురు చూస్తున్నారు.

## ఎస్. ఎస్. పి. నాయకుడు రాజ్‌నారాయన్ అరెస్టు

వారణాసి, జూన్ 10: సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయన్ నిన్న ఇక్కడ తమ ఇంట్లో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.

ఎస్. ఎస్. పి. మున్సిపల్ బోర్డులకు చెందిన ఏడుగురు కార్యకర్తలను కూడా అరెస్టు చేశారు.

శాంతికి భంగం వాటిల్లగలదనే అనుమానంతో ఈ అరెస్టులు జరిగాయి.

తమను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధము, చట్టవిరుద్ధం. రాజకీయ ప్రేరణతో చేసిన పని అని శ్రీ రాజనారాయన్ జైలుకు వెళ్లడానికి సిద్ధమవుతూ అన్నారు.

అంతకు మునుపు శ్రీ రాజనారాయన్ ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించబడే అవకాశాన్ని ప్రస్తావించి ఇది ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిజరిపిన కుట్ర ఫలితమని అన్నారు.

## పంత్‌కు సమర్పించే విజ్ఞప్తి ముసాయిదా: సమైక్యవాదులచర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10 : ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు, వెంగళరావు—రాజమల్లువర్గం, నరసింహారావు వర్గం సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు ఒకే రకమైన విజ్ఞప్తి యివ్వడానికి ముసాయిదా తయారుకు మాజీ మంత్రి శ్రీ ఆనెం వెంకటరెడ్డి బస(శాసన సభ్యుల నూతన వసతి గృహం)లో జూన్ సాయంత్రం ఆరు గంటలకు సమావేశమైనారు. ఈ సమావేశానికి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ భగవంతరావు, శ్రీ శేషావతారం, శ్రీ ప్రభాకరరావు శ్రీ కాజరామనాథం ప్రభృతులు హాజరైనారు. ఆంధ్రప్రాంత సమైక్య వాదులలో మొన్న వచ్చిన ఈ పరిణామం వారికి అచ్చెరువు గొలుపుతోంది.

వెంగళరావు వర్గం కొందరు నిన్న ఉద్రేక కారణాలేవో వారే చెబుతూ మొన్ననే ప్రకటన చేస్తే బాగుండదని నిన్నటి వరకు వాయిదా వేసుకున్నారు. తీరా శ్రీ పంత్ వస్తున్నారనే వార్తవిని ఆయనకే ఇద్దామనుకున్నారు. ఈ లోపల నరసింహారావువర్గంలోని ఆంధ్ర సభ్యులుకూడా మనం అంతా కలిసే ఉందామని ముందుకు వచ్చినట్లు అంతా కలసి ఒకటే విజ్ఞప్తి ఇస్తున్నట్టు తెలుస్తోంది.

రాజధాని నగరంలో ఒక ప్రాంతం వారికి ఉన్న ప్రత్యేక ఏర్పాట్లు పోయి, ఉద్యోగ, విద్యామందిర ప్రవేశ అవకాశాలు సమానంగా ఉండాలనే ప్రతిపాదన కొంచె మించుమించు అంతా అంగీకరిస్తున్నందుకు ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు హర్షిస్తున్నారు. ఇక్కడ తగ్గిన వసతుల మేరకు నష్టం లభిస్తే కేంద్రం వారికి తోడ్పడాలని, వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయము, హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయము ఏర్పాటు చేయాలని, తెలంగాణాలో ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారని తెలుస్తోంది.

ముల్కీ నిబంధనలు హైకోర్టు తీర్పు దృష్ట్యా ఆసంగతమనీ, ప్రభుత్వం క్రింది ఉద్యోగాలకు, మాండలికంగా స్థానికులను ఎన్నిక చేసుకునే విధంగా అధికారాన్ని వికేంద్రీకరణ చేయటలని వారు కోరుతారు.

వెనుకబడిన ప్రాంతం ఎక్కడున్నా ఒకే రీతిగా ముందుకు తేవాలనీ, అందుకు ఒక అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలనీ, ప్రాంతీయ సంఘం ప్రస్తుత పరిస్థితిలో అసంగతమనీ వారు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగుల యిబ్బందుల పరిశీలనకు వెంటనే, ఒక న్యాయమూర్తి సంఘాన్ని వేసి ఫలానా తేదీ లోపల వాటిని పరిష్కరించాలని అదేశించాలని కూడా వారు అడగబోతున్నారు.

——:o:——

## భారత్-పాక్ సైన్యాధికార్ల చర్చలు

అమృతసర్, జూన్ 10 : 1971లో జరిగిన భారత్— పాకిస్తాన్ యుద్ధానంతరం మొదటిసారిగా నేడు వాఘా సరిహద్దు వద్ద భారత సరిహద్దు భద్రతా దళం, పాకిస్తాను రేంజర్స్ దళాధిపతులు (కమాండెంట్స్) సమావేశం జరిపారు.

ఈ సమావేశం సుహృద్భావపూరిత వాతావరణంలో జరిగిందని, సరిహద్దులోదొంగ రవాణా సమస్యలు, సరిహద్దు దాటి వచ్చే పశువుల సమస్యలను గురించి చర్చించడం భారతీయ సరిహద్దు భద్రతా దళం కమాండెంట్ జి. ఎస్. భుల్లార్ పి. టి. ఐ.విలేఖరికి చెప్పారు

సరిహద్దులో నేరాలు, దొంగరవాణాకు సంబంధించిన సమస్యల పరిశీలనకు కనీసం నెంకొకసారి ఉభయ పక్షాలు సమావేశం కావాలని కూడా నిర్ణయించడం జరిగింది.

## గోదావరి జిల్లాలకు వర్షం సూచన

మద్రాసు, జూన్ 10 : ఈ నెల 12వ తేదీ ఉదయము లోపల తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఒక మాదిరి వర్షం నుంచి చాలా వర్షం వరకు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా జిల్లాలలో తేలికపాటి జల్లులు లేదా ఒక మాదిరి వర్షం పడవచ్చు. ఆ తరువాత రెండు రోజుల కాలంలో ఉత్తరఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

——:o:——

## సెప్టెంబరులోగా పాక్ యుద్ధ కైదీలపై విచారణ జరిగే సూచన

న్యూయార్క్, జూన్ 10 సెప్టెంబరులోగా పాకిస్తాన్ యుద్ధ ఖైదీలపై బంగ్లాదేశ్‌లో విచారణ జరగవచ్చునని బంగ్లా ప్రధాని ముజిబ్ సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

## సాయుధ దుండగులచే నేపాలీ విమానం అటకాయింపు

### బలవంతంగా భారత సరిహద్దులో దించివేత

ఖట్మాండూ, జూన్ 10 : ముగ్గురు సాయుధులైన వ్యక్తులు నేడు నేపాల్ వర్గాలవారు చెప్పారు.

విమాన సిబ్బందికిగాని, విమానానికిగాని ఏలాంటి హాని కలిగించలేదు.

విమానం బిరాట్‌నగర్ తిరిగి వెళ్లిపోయింది.

విమానం పోర్‌బస్‌గంజి వద్ద ఆగగానే దుండగులు అక్కడ ఆగివున్న కారులో పారిపోయారని ఇక్కడకు అందిన వార్తలు తెలిపాయి.

ఈ దుండగులను పట్టుకోనడంలో సహకరించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని నేపాల్ ప్రభుత్వం కోరింది.

ఈ దుండగుల వద్దనున్న డబ్బు నేపాల్ రాష్ట్ర బ్యాంకు (సెంట్రల్ బ్యాంకు) నకు చెందినది.

## ప్రస్తుత ఆర్థిక దుస్థితి నివారణకు చర్యలు

### కేంద్ర ఆర్థిక మంత్రి చవాన్ వివరణ

బొంబాయి జూన్ 10: దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక దుస్థితిని నివారించేందుకు అన్ని రంగాలలో ఉత్పత్తి ని అధికం చేయడం నిత్యావసర వస్తువుల పంపిణీని క్రమబద్ధం చేయడం అవసరమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ తెల్పారు.

ధరలు పెరిగిన వని అంగీకరిస్తూ, అధికోత్పత్తి సాధనయే ఇందుకు పరిష్కార మార్గమని ఆయన చెప్పారు. "ఇందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకున్నాం. పంపిణీని క్రమబద్ధం చేసేందుకు అపార ధాన్యాల హోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది" అని వివరించారు.

ప్రస్తుతం ఎదుర్కొనవలసి వస్తున్న అపార కొరత భారత దేశానికి మాత్రమే పరిమితమై ఉన్న సమస్య కాదనీ రష్యా చైనా వంటి దేశాలు కూడా ఆహార కొరతను ఎదుర్కొంటున్నవనీ శ్రీ చవాన్ తెల్పారు.

గుప్తధనం వెలామణి భారీఎత్తున జరుగుతున్న మాట వాస్తవమని శ్రీ చవాన్ అన్నారు.

అయితే దానిని అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గుప్త ధనాన్ని అనేక రకాల లావాదేవీలలో వాడుతారు కాబట్టి అది అంత తేలికైన పని కాదు" అని కూడా ఆయన కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగించిన అవంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సమస్యను అవగాహన చేసుకుని అనవసరమైన వస్తువుల విలాస వస్తువుల వాడకం తగ్గించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్టీలో విభేదాలు కలవన్న వార్త లను గూర్చి అడుగగా "మవులిక సమస్యల పై విభేదాలు ఉన్నాయని మీరు అనుకుంటున్నట్లయితే అలాంటివి ఏవీ లేవని నేను మీకు చెప్పగలను" అని శ్రీ చవాన్ ప్రత్యుత్తరమిచ్చారు.

విభేదాలు ఉన్నవారు పార్టీని విడిచి వెళ్లారని ఆయన తెల్పారు. అయితే పార్టీలో స్వల్పమైన అభిప్రాయ బేధాలు ఉంటే ఉండవచ్చునని వాటిని సర్దుబాటు చేయగలిగిన శక్తి పార్టీ నాయకత్వానికి కలదనీ అన్నారు.

## ముటాతత్వం తగదు: పార్టీ సభ్యులకు విజ్ఞప్తి

ఏ రంగంలో కృషి చేస్తున్నప్పటికీ ముటాతత్వాన్ని విడనాడి దేశ సమస్యల పరిష్కారానికి సమైక్యంగా పని చేయవలసిందని శ్రీ చవాన్ కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేశారు.

జవుళి మిల్లులు అధికంగా ఉన్న వరేళ్ప్రాంతంలో రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

## కాశ్మీర్ అధీనరేఖ వద్ద పాక్ చేరజాకార్ల కేంద్రీకరణ

శ్రీనగర్, జూన్ 10 : జమ్మూ కాశ్మీర్‌లో అదీనరేఖకు తమ వైపున, దాడికి గురి కాగల ప్రాంతాలలోనియోగించబడుతున్నపాకిస్తాన్ సైనిక సిబ్బందికి దుండే వీలు కల్పించే నిమిత్తం సరిహద్దు ప్రాంతాన్ని పాకిస్తాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నది.

ఆక్రమిత కాశ్మీర్ నుంచి తిరిగి వచ్చిన వారిజట్టు, బారా ముల్లా జిల్లా యూరి రంగంలో రెండు రోజులపాటు పర్యటించడానికి వచ్చిన రాష్ట్ర వర్క్స్ శాఖామంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయ్యద్ వెంట ఉన్న పత్రికా రచయితలకు ఈ సమాచారం తెలియజేశారు.

ఈ జట్టు అదీన రేఖకు భారత్ వైపున ఆక్రయం కోసం ఆక్రమిత ప్రాంతం నుంచి యిటీవల పారిపోయివచ్చిన 17 కుటుంబాలకు చెందినది.

గడచిన రెండు వారాలలో పలువురు పురుషులు, స్త్రీలు, పిల్లలు అదీన రేఖలో కొన్ని చోట్ల నిదుగా ఆక్రమిత కాశ్మీర్ నుంచి పారిపోయివచ్చారు.

వారిలో అధిక సంఖ్యాకులు 1965లోను 1971 లోను యుద్ధాలు జరిగినప్పుడు ఆక్రమిత కాశ్మీర్‌కు పారిపోయారు.

పాకిస్తాన్ అగ్రగామి స్థానాల్లో ఒక సద్దతో కట్టబడిన గుడిసెలను విలేకరులు చూసినప్పుడు, తిరిగివచ్చినవారు చెప్పినది ధ్రువీకృతమైంది.

ఈ 'గుడిసెల'లో ఉండే రజాకార్‌లనబడే పాక్షిక సైనిక సిబ్బందికి తేలికరకం ఆయుధాల వినియోగంలో శిక్షణ యివ్వబడిందని, ఒక్కొక్కరికి నెలవరిన వంద రూపాయలు ముడుటున్నదని తిరిగివచ్చినవారు తెలిపారు.

——:o:——

## 1973-74 లో పాక్ రక్షణ శాఖ ఖర్చు రు. 423 కోట్లు

న్యూఢిల్లీ, జూన్ 10 : 1973-74లో పాకిస్తాన్ రక్షణశాఖ ఖర్చు గత సంవత్సరంలో మారిదిగానే రు 423 కోట్లు మేరకు ఉంటుంది.

ఆర్థిక మంత్రి డా. ముదస్సర్‌హుస్సేన్ నిన్న సాయంత్రం జాతీయ శాసన సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఈ విషయం ప్రకటించారు.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని పాకిస్తాన్ రేడియో నేరుగా జాతీయ శాసనసభ నుంచి ప్రసారం చేసింది.

హైదరాబాదు, జూన్ 10 : శ్రీ ఆర్. విఠల్‌రావు, ఐ. ఎ. ఎస్. పెరుగు నుంచి తిరిగి రాగానే హోంశాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు.

ప్రగతి నికేతన్
Pragati Niketan
Residential School
For
Upper Primary & High School Education
4వ నెంబరు పోలీసు స్టేషన్ వద్ద
మార్కాపురం పేట. Phone 77971 విజయవాడ-2.
పునఃప్రారంభం 11-6-73
- ఇంగ్లీషు నర్సరీ, తెలుగు నర్సరీ తికైన్జ్ ప్రైమరీ & అప్పర్ ప్రైమరీ— హైస్కూలు— మెట్రిక్ తరగతులకు శిక్షణ
- 7వ తరగతి పాసయిన విద్యార్థులకు 8, 9, 10 తరగతులు శిక్షణ. ఇచ్చి S. S. C. పబ్లిక్ పరీక్షకు పంపుదుము.
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- బాలికలకు: ప్రత్యేక తరగతులు
- విడిగా హాస్టల్ వసతి, లేబొరేటరీ సదుపాయములు
- విద్యార్థినీ విద్యార్థులకు స్వంత ఖర్చులతో ప్రయాణ సౌకర్యములు కలించబడును.
- ప్రైవేటుగా చదువుకొని బాల బాలికలకు 7వ తరగతి, 10వ తరగతి (S. S. C) పబ్లిక్ పరీక్షలకు, ఆంధ్రమెట్రిక్ పరీక్షకు మంచి శిక్షణ
- ప్రతి తరగతిలోను పరిమిత సంఖ్యలో మాత్రమే విద్యార్థులను చేర్చుదుంటాము
- విద్యతోపాటు క్రమ శిక్షణ మా ప్రత్యేకత.
యలమంచిలి చంద్రశేఖర్,
M. A. B. Ed. L. T. G. D.
ప్రిన్సిపాల్—కరస్పాండెంట్.

EDUCATIONAL

అల్లోపతిక్ D.A.M.P డిప్లొమా & మాడరన్‌మెడిసిన్ ప్రాక్టికల్ ట్రయినింగ్ 25.6.73 నుండి 30.6.73 వరకు పొందుటకు విదేశాలకు రు2ఎం.ఒ.నంపవలెను. Gandhi Medical Institute (Govt. Regd.) Arani P.O. No.601101, Chingleput Dist.

భూమి అమ్మకము

తిరుపతి—రేణిగుంట రోడ్డుమీద, రేణిగుంట రైల్వే స్టేషన్‌కు ఒక మైలుదూరములో రేణిగుంటకు చెందిన 80 యకరముల భూమి అమ్మకమునకు గలదు. ఈ భూమిమీద యిదివరకే ఇండ్ల స్థలములకు లే—అవుట్ తయారు అయియున్నది. వివరములకు వ్రాయండి. బాక్సు నెం: 1594, C/O ఆంధ్రపత్రిక. 7. తంబుచెట్టివీధి. మద్రాసు—1.

గాదశీణ రైల్వే

విద్యార్థులకు తగ్గింపు రైలుప్రయాణం రేట్లు

ఇండియాలోని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారిచే గుర్తింపబడిన పాఠశాలకు/అన్ని రకములైన కాలేజీలకు చెందిన విద్యార్థులకు / రాష్ట్రమునందలి యూనివర్శిటికి చెందిన పాఠశాలకు / కాలేజీకు చెందిన విద్యార్థులకు వారు తమ పాఠశాలనుండి, కాలేజీల నుండి,ఇన్‌స్టిట్యూషన్‌నుండితమ గృహములకు, ట్యూషనింగ్ కేంద్రములకు లేక ఎగ్జామినేషన్ కేంద్రములకు మరియు అచ్చట నుండి తిరిగి తమ్మట్టుకు యిరువైపులా రాకపోకలకు తగ్గింపు ప్రయాణపుపు రేట్లు మంజూరు చేయబడును. విద్య విషయముగా లేక చారిత్రక ప్రసిద్ధి మరియు కళా ప్రాధాన్యత గల ప్రాంతములకు రైలుమీద పది మందికి తక్కువ గాకుండా, జట్టుగా ప్రయాణము చేయు విద్యార్థులు కూడా యీ తగ్గింపు ప్రయాణపు రేట్లు పొందుటకు అర్హులు. అయితే వీరు యీ తగ్గింపు రేట్లు పొందుటకు తమ ఇన్‌స్టిట్యూషన్‌ల యొక్క ప్రధానాధికారి లేక, కాలేజీ ప్రధానాధికారులనుండి పొందిన సర్టిఫికేట్లు దాఖలు పర్చవలెను. ఈ సర్టిఫికేట్లను ఆమోదింపబడిన ఫారములలో విద్యా సంస్థ ప్రధానాధికారి నుండి డూప్లికేటులో పొంది, కన్‌సెషన్ రేట్లతో టిక్కెట్లు పొందుటకై పేరులో స్టేషన్ వద్ద దాఖలు పర్చవచ్చును.

ఒక్కొక్క తరగతి యివ్వబడు ప్రయాణపు తగ్గింపు రేట్లు మొత్తము యీ క్రింది విధముగా నుండును:—

I వ తరగతి — 15%
II వ తరగతి — 25%
III వ తరగతి — 50%

విద్యా సంబంధమైన యాత్రలలో రిజర్వుడ్ కాలేజీలో ప్రయాణము చేయు విద్యార్థులకు కూడా యీ తగ్గింపు ప్రయాణపు చార్జీలు వర్తింప చేయబడును.

ఇదే రేటులో తగ్గింపు చార్జీలు — (i) విద్య విషయమై యాత్రలలో పోవు ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు మరియు ఒక అటెండెంటు వంతున విద్యార్థులతో పోవు ఉపాధ్యాయులకు కూడా తగ్గింపు ప్రయాణపు రేట్లు యివ్వబడును. (ii) ఎస్కార్టు రైస యెడల, ప్రతి 15 విద్యార్థులకు, ఒక ఎస్కార్టు వంతున తగ్గింపు రేట్లు అనుమతింప బడును.

విదేశీయులు ఇండియాలో చదువుకొనుటలో భారత ప్రభుత్వమువారిచే యేర్పాటు చేయబడిన క్యాంపులకు మరియు సెమినార్లకు హాజరగునప్పుడు లేక ఇండియన్ కౌన్సిల్ ఫార్ కల్చరల్ రిలేషన్సు వారిచే యేర్పాటు చేయబడిన క్యాంపులు మరియు సెమినార్లకు హాజరగుటకు మరియు తమ లీవు దినములలో చారిత్రాత్మకమైన లేక యితర ముఖ్యమైన యితర ప్రాంతములకు వెళ్ళుటకు తగ్గింపు ప్రయాణపు రేట్లు యివ్వబడును.

విదేశమునకు చెందిన విద్యార్థులు, ఇండియాకు విద్యా విషయమైన ప్రయాణము చేయునప్పుడు వారు ఒంటరిగా వచ్చినను, లేక పార్టీలలో వచ్చినను వారికి తగ్గింపు ప్రయాణపు రేట్లు యివ్వ బడును. ఇట్టి విద్యార్థులు తమ క్లెయిమును రుజువుచేసి కొనుటకు తమ దేశము యిచ్చిన తమ పాస్‌పోర్టు లేక ఆ యూనివర్శిటిలచే జారీచేయబడిన గుర్తింపు సర్టిఫికేట్లు చూపెట్టవలెను.

పెద్దోళ్లు కులములు, మరియు పెద్దోళ్లు తెగలకు చెందిన విద్యార్థులు పైన తెలుపబడిన సాధారణ తగ్గింపు రేట్లు మీద 50% తగ్గింపు పొందుటకు అర్హులు.

క్రీడలు, వ్యాయామ సమావేశములు టోర్నమెంట్లు, వ్యక్తులకు లేక టీములకు, సంబంధించిన అఖిల భారత సోటీలు లేక రాష్ట్ర విద్యా సంస్థలు లేక యూనివర్శిటీల నడుమ సోటీలకు హాజరగుటకై, ప్రయాణము చేయు విద్యార్థులకు వారు అవసరమైన సర్టిఫికేటు దాఖలు పరిచిన యెడల, తగ్గింపు రేట్లు మంజూరు చేయబడెదరు.

రాము విద్య సంబంధించు ఇన్‌స్టిట్యూషన్ ప్రధానాధికారి నుండి నిర్ణీత ఫారములలో సర్టిఫికేటు దాఖలు పర్చినయెడల, గుర్తింపబడిన విద్యా సంస్థల విద్యార్థులకు తమ నివాసమునుండి తాము చదువుచున్న విద్యా సంస్థకు రాకపోకలు చేయుటకు తగ్గింపు రేట్లలో సీజన్ టిక్కెట్లు జారీచేయబడును.

అవసరమైనచో ఇందుకు సంబంధించిన యితర వివరములు, ఇన్‌స్టిట్యూషనులు, మరియు కాలేజీల ప్రధానాధికారులందరు లయా డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్లను లేక చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటును, మద్రాసు వారిలో సంప్రదించ కోరదమైనది.

సౌత్ రైల్వే కమర్షియల్ సూపరింటెండెంట్

Pub 4/1/A/1/105

నెల్లూరు సాంఘిక సంక్షేమ సంస్థ

టెండరు నోటీసు

1. పాత్రలు
2. పర్చీచరు

నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకము దారునికి తేది 22—6—1973 సా. 4 గంటలలోగా చేరునట్లు పంప గోరబడుచున్నవి.

పూర్తి వివరములలో గల టెండరు ఫారములను పొందగోరువారు వానిని ఒక్కొక్క కాపీకి రు. 2/— వంతున ఆఫీసు నందు పని దినములలో యేనాడైనా పని వేళలో గాని లేక మనిఆర్డరుద్వారా గాని చెల్లించి, డిస్ట్రిక్టు సోషియల్ వెల్ ఫేర్ ఆఫీసరు, నెల్లూరు వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండర్లను సీలువేసిన, కవర్లలో వుంచి, నరకు కవర్లు మీద నెల్లూరు జిల్లా, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు "పాత్రలు మరియు పర్చీచరు సప్లయి చేయుటకు టెండర్లు" అని వ్రాసి, నిర్ణీత తేదీలోగా ఈ క్రింది సంతకముదారునికి చేరునట్లు పంపవలెను.

టెండర్లను తేది 22—6—73 నాడు సా. 4 గంటలకు, నెల్లూరునందలి డిస్ట్రిక్టు సోషియల్ వెల్ ఫేర్ ఆఫీసు ఆఫీసు, (జనరల్) నందు నెల్లూరు డిస్ట్రిక్టు సోషియల్ వెల్ ఫేర్ ఆఫీసరు (జనరల్) వారిచే తెరువబడును. టెండరు ఫారముల ఖరీదు తిరుగు ఇము యివ్వబడదు.

డిస్ట్రిక్టు సోషియల్ వెల్ ఫేర్ ఆఫీసరు
(జనరల్) ఇన్‌చార్జి, నెల్లూరు.

శ్రీ వెంకటేశ్వర వేదశాస్త్ర ఆగమ విద్యాకేంద్ర

టి. టి. దేవస్థానములు, తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానములవారు, 1973—74 విద్యా వార్షికమునుండి ప్రస్తుతు వేద పాఠశాలను పొడిగించుటయేకాక స్థాయి వరకు, వేదశాస్త్ర ఆగమ విద్యలను బోధించు సంస్థగా ఉన్నతస్థాయికి పెంచుతూ, అందు యీ క్రింద వివరింపబడిన కోర్సులు బోధించుటకు తీర్మానించియున్నారు.

I

వేద శాస్త్ర (ఉత్తర భాగ)

1. ఋగ్వేద భాష్యం
2. శుక్ల యజుర్వేద భాష్యం.
3. కృష్ణ యజుర్వేద భాష్యం.
4. సామవేద భాష్యం.
5. అథర్వణ వేద భాష్యం.

II

వేదములు (ఉత్తరభాగ)

1. ఋగ్వేద (ఘనాంతం).
2. శుక్ల యజుర్వేద (ఘనాంతం)
3. కృష్ణ యజుర్వేద (ఘనాంతం)
4. సామవేద (వదాంత).

III

శాస్త్రములు (ఉత్తరభాగ)

1. న్యాయ
2. మీమాంస
3. వ్యాకరణ
4. అద్వయిత వేదాంత
5. ద్వైత వేదాంత
6. విశిష్టాద్వైత వేదాంత

IV

ఆగమములు (ఉత్తరభాగ).

1. వైభవన ఆగమ
2. పంచరాత్ర ఆగమ
3. శైవ ఆగమ.

పై సబ్జక్టు లన్నియు 3 యేండ్ల కాలపరిమితి గల కోర్సులు. తమ సబ్జక్టులందు ఎమ్. ఎ. వేదశాస్త్ర ఆగమ విద్యల్ నడపే కమిటీ పరీక్షయందుపూర్వభాగములో ఉత్తీర్ణులైనవారు మాత్రమే, వారు 30 యేండ్ల వయస్సువరకు లోబడియున్న వారైనచో యీ కోర్సులందు ప్రవేశము పొందుటకు అర్హులు. నెల ఒకటికి రూ. 200/— వంతున స్థాయిఫండు చెల్లించబడును. స్థాయిఫండు నందు భోజన, నివాస ఖర్చులు కలిపివుండును.

దివ్య ప్రబంధం (పూర్వ భాగ): 4 యేండ్ల కోర్సు.

వైష్ణవ ఆనవాలు మరియు పంచసంస్కారములు పొంది, 12 యేండ్ల వయస్సునకు లోబడిన అభ్యర్థులు మాత్రమే ఈ కోర్సునందు ప్రవేశము పొందుటకు అర్హులు. నెల ఒకటికి వీరికి రు. 60/— స్థాయిఫండుగా చెల్లించబడును. ఇట్టు చెల్లించబడిన డబ్బులో భోజన, నివాస వసతులు చేరియున్నవి.

ఈ కోర్సులందు ప్రవేశము పొందుటకు తగిన అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు దాఖలుచేయ గోరడమైనది. పై కోర్సులందు ప్రవేశము పొందగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను పాదా కాగితముమీద యీ క్రింది వివరములను తెలుపుచూ పంపుకొన గోరడమైనది.

1. విద్యార్థి పేరు (పూర్తిగా)
2. తండ్రి పేరు
3. పుట్టిన తేదీ
4. ప్రస్తుతపు పోస్టల్ అడ్రసు.
5. అభ్యర్థి చేరదలచుకున్న సబ్జక్టు
6. అర్హతలు: (ఎస్. వి. వేదశాస్త్ర ఆగమ విద్యల్ నడప్ కమిటీవారు నడిపిన పూర్వ భాగ పరీక్షలో అభ్యర్థి యే సంవత్సరమునందు ఉత్తీర్ణులైనది.)

పూర్తి వివరములు గల దరఖాస్తులు తేదీ 20—6—1973 నాటికి లేదా అంతకు ముందుగా "ప్రిన్సిపాల్, ఎస్. వి. వేద పాఠశాల, తిరుమల"కు చేరునట్లు పంపవలెను. ఇందుకు సంబంధించిన మరి యేదైన వివరములు కావలసియున్న యెడల, వానిని ప్రిన్సిపాల్, ఎస్. వి. వేద పాఠశాల, తిరుమల వారినుండి రు. 0—20 పైసల పోస్టలు స్టాంపులుగల కవరు పంపి పొందవలెను.

(సం) ఎస్. వి. సుబ్రహ్మణ్యన్.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
టి. టి. దేవస్థానములు, తిరుమల.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, 27—1—24, ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

MACHINERY

"హెూతి" యంత్రములు ఇవ్వడు "ప్రారంభపు చెల్లింపులేనట్టి" యు నులభమైన ఇతర పైర్ వర్కేస్ పద్ధతులమీదను లభింపగలవు. వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు, ప్రింటింగ్ బాండుపేపు మిషనులు శ్రేష్ఠమైనవి! సరసమైనవి!! వేలాది సంఖ్యలో దక్షిణ ఇండియాలో పనిచేస్తున్నాయి. 5 యేండ్ల హామీ. వెంటనే డెలివరీ చేయబడును. Modi 28/E Post Office St Madras-1

వేలము అమ్మకము

తేది 13—6—73 నాడు ఉదయం 9 గంటలకు ఇన్‌సీడి/ఎంఎస్‌డి, జిఐసి, తిరుచ్చి యందున్ను తేది 20—6—73 నాడు మెకానికల్ & జనరల్ స్టోర్స్ డిపో, ఆలేకపురం, పైనూరు నందున్ను తేది 27—6—73 నాడు జిఎస్‌డి / పెరంబూరు, దక్షిణ రైల్వే యందున్ను ఫ్రెస్‌కుడినాన్ ఫ్రెరస్ స్క్రాపు, తాజా కటింగులు వనికిరాని లోహింగ స్టాకు పీపాలు వగైరాలు చంద్రమణి & కంపెనీ, మద్రాసు—600001 (ఫోన్: 21276) వారిచే బహిరంగముగా విక్రయింపబడును.

పశువుల వేలము

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము

అల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చి ప్రాజెక్టు ఆన్ కాటిల్, లాం ఫారం - గుంటూరు—2

17—6—1973 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లాంప్రజుపుల ఫారం, గుంటూరు—2 ఆవరణలో ప్రాజెక్టుకు చెందిన ఒంగోలు జాతిని సుమారు 6 అవులు— 9 పెయ్యదూడలు, 6 కోడెదూడలు, (1 సం. లోపు) వేలం వేయబడును.

ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా రు 100 లు ధరావతు కట్టి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలంలయి పోయిన పిదప వేలంలో నెగ్గని వారికి వాపసు యివ్వబడును. వేలంలో నెగ్గినవారు సదరు వేలం సొమ్మును పూర్తిగా చెల్లించి మరుసటి రోజు లోపున తీసుకొని వెళ్లవలయును. వేలము నకు సంబంధించిన తదితర నిబంధనలు ఖాయపరచుటయందు లాం వళువుల ఫారం సైంటిస్టువారిదే తుదినిర్ణయము. మిగతావివరములు ఆఫీసు పని చేయు సమయములో తెలుసుకొనవలయును.

కె. నరసయ్య నాయుడు,
సైంటిస్టు ఇన్‌చార్జి

విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్

టెండరు నోటీసు

"తాటిచెట్లపాలెమునందుపోర్టుహౌసింగ్ కాలనీకి డిస్పెంసరీ భవనము నిర్మించు పనికి" గాను అనుభవముగల కంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండర్లు నిర్ణీతఫారములో కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ: రు. 82,058. సదరు టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 14—6—73 తేదీ మ. 3 గం.వరకు అందుకొనబడును. అదేరోజు మ. 3—05 గంటలకు తరువాత టెండరు కమిటీ వారిచే హాజరైయున్నట్టి టెండర్లు సమక్షమున సదరు టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పని చేయు ఏ దినమునందైనను లాంగా టెండరు సెట్టు ఒకటికి రు. 10 (పది రూపాయలు మాత్రం) వంతున పైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ రెవిన్యూ ఎర్నింగ్ సెక్షన్ వారికి చెల్లించవలెను. పైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసరునుండి పొందిన క్యాష్ రశీదును టెండరు ఫారములు వగైరా కొరకు పంపు దరఖాస్తుతోపాటు జతపరచి చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తునందు స్పష్టంగా (i) డబ్బు డిపాజిట్టు చేసియున్న పని పేరు, (ii) టెండరు పెట్ట దలచిన కంట్రాక్టరు పేరు (iii) కంట్రాక్టరు అడ్రసు వ్రాయవలెను.

3. టెండరు ఫారముల ఖరీదును మనియార్డరు ద్వారా పంపువారు తమకు ఏ పని యొక్క టెండరు ఫారములు కావలసినదియు స్పష్టంగా ఎం. ఒ. కూపనులో తెలుపవలెను అట్లు చేయకున్నచో టెండరు ఫారములు పంపబడక పోవచ్చును. అందుకై పోర్టు ట్రస్ట్ యెట్టి బాధ్యత వహించదు.

4. టెండరుదార్లు గడిచిన మూడుఏండ్లలోగా ఇటువంటి పనులను రు. 33,000 విలువకు తక్కువలేకుండా చేసియున్నట్లు తగిన ఋజువును చూపవలెను. టెండరు ఫారము కొరకు పంపు దరఖాస్తుతోపాటు కూడా యిట్టి దాఖలాలు జతపర్చి పంపవలెను. అట్లు జతపరచి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు పంపబడిన డబ్బు కూడా వాపసు చేయబడదు.

5. పైన వివరించిన నిబంధనలు వున్నప్పటికిన్ని యే కారణము తెలుపకయే యే పార్టీకి గాని, టెండరు ఫారములు జారీచేయుటకు లేదా రిజర్వు చేసికొనియున్నారు.

చీఫ్ ఇంజనీరు

# ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నం: తెలంగాణా విద్యార్థుల హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ మచ్చుకి సమస్య పరిష్కారానికి ఎట్టి కృషి చేయకుండా వేర్పాటువాద శాసన సభ్యులను కూడగట్టుకొని ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నిస్తే రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాలలోను తీవ్రమైన ఉద్యమం ప్రజ్వరిల్లగలదు అని తెలంగాణా విద్యార్థి సంఘటన ఈవేళ హెచ్చరించింది.

తెలంగాణా విద్యార్థి సంఘటన ఈ వేళ ఉదయం ఇక్కడ శ్రీ ఆలీ రజా అధ్యక్షతను సమావేశమై దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ రాక సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి సింహావలోకనం చేసింది.

విద్యార్థి సంఘటన పక్షాన ఒక రాయబార వర్గం రేపు కేంద్రమంత్రి శ్రీ పంత్ ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనను కలుసుకుని ప్రజల అభీష్టానుసారం రాష్ట్ర విభజన అవశ్యకత గురించి ఆయనకు వివరించగలదని శ్రీ అలీరజా పేర్కొన్నారు.

నిర్బంధ సవ్వైక్యత కోసం ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుచేస్తున్న ప్రతిపాదనలను విద్యార్థి సంఘటన నిశితంగా గర్హించింది.

## రాజమల్లు ప్రకటనపై ఇద్దరు తెలంగాణా నాయకుల విమర్శ

హైదరాబాదు, జూన్ 10 : తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు ప్రతిపాదించిన అయిదు సూత్రాల ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందర రావు నిన్న తీవ్రంగా ఖండించారు.

ఇది తెలంగాణా ప్రజలు, ఉద్యోగుల ప్రయోజనాలను పూర్తిగా వదులుకోవడం మినహా మరేమీకాదని, ఈ ప్రాంతపు ప్రజల ప్రయోజనాలను రక్షిస్తాడని భావించబడిన ప్రాంతీయ సంఘాధ్యక్షుడు తన రాజకీయ లక్ష్యాల కోసం వారి శ్రేయస్సును తాకట్టు పెట్టడానికి సిద్ధపడినట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకాన్ని ఆమోదించిన ఆంధ్ర మాజీమంత్రులలో కొందరు యిప్పుడు తెలంగాణా ఉద్యోగుల రక్షణలన్నింటినీ తొలగించాలని కోరుతున్నారని, వారి దురుద్దేశానికి సాక్ష్యమని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోని తెలంగాణా ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్న ధృఢ వైఖరిని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అవలంబించిందని, ఆంధ్ర సవ్వైక్యవాదుల విషయంలో తమ భయాలు నిజమని ఋజువైనవని ఆయన అన్నారు. శ్రీ రాజమల్లు ప్రతిపాదనలను తిరస్కరించవలసిందని ఆయన తెలంగాణా నాయకులకు, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర నాయకుల ఒత్తిడి వల్ల ఏ సూత్రాన్నయినా తెలంగాణా ఉద్యోగులపై రుద్దితే, తెలంగాణా ఉద్యోగులు సవ్వైక్యంగా ఆ సవాలును ఎదుర్కొనడం తప్పని సరి అవుతుందని ఆయన హెచ్చరించారు.

## లస్కరీ విమర్శ

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లుగాని, మరే సవ్వైక్యవాదిగాని సూచించే పథకం రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించదని, రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కారమని నగర తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ కీతల్‌సింగ్ లస్కరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రాజమల్లు ప్రభుత్వం ప్రసంగాల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, వారు స్వప్రయోజనాల కోసం తెలంగాణను విక్రయించడానికి సిద్ధపడ్డారని ఆయన అన్నారు. ప్రజల మధ్య ఎలాంటి స్థానంలేని అలాంటి నాయకులను కేంద్రం ఎందుకు ప్రోత్సహిస్తున్నదో అర్థం కావడంలేదని ఆయన పేర్కొన్నారు.

పెద్దపోస్టు పట్టిస్తున్న సవ్వైక్యవాదుల పట్ల జాగ్రత్తగా ఉండవలసిందని కేంద్రాన్ని హెచ్చరిస్తూ, ఆంధ్ర— తెలంగాణా

ఆమదాలవలస కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, అమదాలవలస.

శ్రీ మార్కెట్ పంచదార అమ్మకమునకు టెండరు

'ఫారిన్ సేల్ పంగర్' వ్యాపారము చేయుటకు ఇష్టపెట్టు కలిగియున్న తీర్పు నుండి 1972—73 ఉత్పత్తికి సంబంధించి డి.30 గ్రేడ్ పంచదార 203 స్పిండిల్సును కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకందారునికి 17 జూన్ 1973 ఉ. 9 గంటలలోపు అందునట్లు కోరబడుచున్నవి. టెండర్లను స్వయంగా లేక పోస్టు ద్వారా దాఖలు పర్చవచ్చును. టెండర్లను ఆదేరోజు ఉ. 10 గం.కు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును. ఫ్యాక్టరీ నిర్దేశించిన షరతులు, నిబంధనలకు లోబడి విక్రయము జరుగు చేయబడును.

టెండరు ఫారములు మరియు అమ్మకపు షరతులు, నిబంధనలను పెట్టు 1 కిరు 2—00 వంతున చెల్లించి పనివేళలలో ఫ్యాక్టరీ ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం) ఎల్. సత్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు,
తేది 5— 6— 1973.

## రంగంపేట సమితిలో మంచినీటి సౌకర్యం

పెద్దాపురం, జూన్ 10: తూర్పు గోదావరి జిల్లా రంగం పేట పంచాయితీ సమితి ఒకటి రెండు, అయిదు, ఆరు స్థానాలా పంగాల సమావేశాలు సమితి ప్రెసిడెంటు శ్రీ పుండి విల్లి వీరవెంకటలక్ష్మీ ప్రతిరావు అధ్యక్షతన రంగంపేటలో జరిగాయి.

బి.డి.ఒ. శ్రీమతి వి. శారీవ కుమారిమాట్లాడుతూ, ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు సభ్యులు పంచాయితీల నిధులలో మంచి నీటి సరఫరాకు, సకాలంలో తగిన చర్యలు తీసుకోవలసినదని కోరారు.

సమితి ప్రాంతంలోని 17 గ్రామాలలో 76 చెరువుల మరమ్మత్తులకు రు. 47142 బాలవరం, వాలుతిమ్మాపురం, ఇళ్లవల్లి హరిజన వాడలలో ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి రు. 30 వేలు, ఇర్రిపాక, సోమవరం, రాజపూడి, సూరంపాలెం, బాలవరం, గ్రామాలలోని మహిళా మండలులకు కుట్టు మిషనులను సప్లయి చేసేందుకు రు. 1497 మంజూరు చేస్తూ ఈ సమావేశాలలో తీర్మానించారు.

కృష్ణవరంలో 25 హరిజన కుటుంబాల వారికి, ఆరువెనుకబడిన తరగతుల కుటుంబాల వారికి ఇండ్ల స్థలాలకై 2—71 ఎకరాల భూమిని మంజూరు చేశారు.

## జిల్లా కొత్త పి. జి. సెంటర్ కై పట్టభద్రుల విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 10: జిల్లా ముఖ్యపట్టాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే అనేకమందలమంది గ్రాడ్యుయేట్‌లు ఇతర రాష్ట్రాలకై పరుగులు తీయు నక్కరలేదని—విశ్వవిద్యాలయాధికారులకు మొన్న ఉదయం ఇక్కడ శాతవాహన కళాశాలలో జరిగిన పట్టభద్రుల సమావేశం కోరింది. సభకు బందరు గ్రాడ్యుయేట్‌ల సంఘం నాయకులు శ్రీ మజ్జి జనార్దనరావు అధ్యక్షత వహించారు. పోస్టుగ్రాడ్యుయేట్‌లనుంచి కొన్ని సంస్థలు వసూలు చేస్తున్న విరాళాలు నిషేధించాలని, విజయవాడలో ఐ. ఏ. ఎస్. శిక్షణ ఒరగటులను ఏర్పాటు చేయాలని ఎం. ఏ., ఎమ్. కామ్.లకు కరస్పాండెన్స్ కోర్సు ప్రారంభించాలని, కూడా యీ సమావేశం తీర్మానాలు చేసింది.

## కాకినాడ తాలూకా జాలరుల ఇబ్బందులు

కాకినాడ, జూన్ 10 : నూలుదారం, బుంగాలు, పట్టిడీ, తక్కువ బుంగాలు అప్పించవలసిందిగా కాకినాడ తాలూకా తీర ప్రాంత జాలరులు గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్‌కు విజ్ఞప్తి పంపుకున్నారు.

స్థానిక మార్కెట్‌లో తాము మామూలు నూలు కొనుగోలు చేయలేకుండా ఉన్నామన్నారు. తమ గ్రామాలను ఒక పర్యాయం సందర్శించవలసిందిగా వారు శ్రీ సరీన్‌ను కోరారు. కంట్రోలు ధరకు ఒక్కొక్క వ్యక్తి 30 కిలోల నూలును సప్లయి చేయటలని కోరారు.

జిల్లా కలెక్టరుకు కూడా యిదే విధమైన వినతిపత్రాన్ని వారు సమర్పించారు. జాలరుల సహకారసంఘం అధ్యక్షుడు డా. హాస్టేన్ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

## కవాతు ప్రదర్శనకు చైనా అధికారి హాజరు

పూనా, జూన్ 10 : ఇచ్చటకుసమీపంలో గల ఖడక్‌వాస్లాలోని జాతీయ సైనిక శిక్షణ కళాశాలలో శిక్షణ పొందినవారి కవాతు ప్రదర్శన చూడడానికి భారతదేశంలోని చైనా రాయబార కార్యాలయం సైనిక అధికారి ఆయన భార్య నిన్న వచ్చారు.

1962 తరువాత కవాతు ప్రదర్శనను చూడడానికి ఒక చైనా అధికారి రావటం ఇదే ప్రథమం.

కవాతు ప్రదర్శనలో సైనిక దళ ప్రధానాధికారి జనరల్ జెపూర్ సైనిక సందేశం స్వీకరించారు.

## ఉస్మానియా ఎం. ఏ. పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10 : ఎం. ఎ., ఎం. ఎస్. సి., ఎం. కాం., ఎం. బి. ఎ., ఎం. ఇ. ఎల్ పరీక్షలు జూన్ 16 నుంచి ప్రారంభమవుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

"రింగ్‌స్టిక్స్"లో డిప్లొమా పరీక్షలు జూలై 2 నుండి జరుగుతాయని ఉస్మానియా యూనివర్శిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

న్యూఢిల్లీ, జూన్ 10 : ఆలీఘర్ ముస్లిం యూనివర్శిటీలో చదివిన పలువురు విద్యార్థులు, యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడితో సహా నిరాహారదీక్ష చేపట్టారు. విద్యాశాఖ మంత్రి జస్టిస్ మహమ్మద్ అలాన్సు చేశారు.

## పంత్ పర్యటన: శ్రీ సుంకర, శివాజీల హెచ్చరిక

విజయవాడ, జూన్ 10: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ సుంకర సత్యనారాయణ, ఆంధ్రప్రజాపరిషత్ కార్యదర్శి శ్రీ యలమంచిలి శివాజీ యీ క్రింది విధముగా ప్రకటిస్తున్నారు:

కేంద్ర దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ 11 వ తేదీ హైదరాబాదు వస్తున్నట్లు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ ప్రాంత నాయకులతోను చర్చించి వారి అభిప్రాయాలు స్పష్టంగా తెలుసుకోగోరుతున్నట్లు పత్రికా వార్తలొస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌ని సవ్వైక్యంగానే వుంచి, సవ్వైక్యతావాదులనిచెప్పుకొనేవారు కాంగ్రెసు నాయకుల మధ్య సామరస్యం సాధించి ఎవరో ఒకరి నాయకత్వంలో తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గాన్ని స్థాపించడానికై శ్రీ పంత్ గారి రాక ఉద్దేశింపబడిందని సామాన్య ప్రజలు అభిప్రాయపడడంలో అసహజం లేదు.

శ్రీ పంత్‌గారి రాక సందర్భంలో హైదరాబాదులోని కాంగ్రెసు శిబిరాల్లో తీవ్రమైన సంచలనం ఏర్పడినట్లు తెలుస్తున్నది. ఎవరికి వారు రాబోవు మంత్రివర్గంలో తమ స్థానాలు పదిలపరచుకొనడానికి తమ అనుయాయులతో అంగబలంతో సిద్ధమవుతున్నారు. ఈ పరిస్థితులలో నిన్న నాక మొన్న రాష్ట్రవిభజన పరిష్కార మార్గమని స్పష్టంగా ప్రకటించిన ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెసువాదుల బాధ్యత చాలా గురుతరమయినది వీరు పదవులకోసం ఆశించక, ప్రలోభాలకు లొంగక, శ్రీ కె. సి. పంత్‌తో స్పష్టంగారాష్ట్ర విభజనయే ఏకైక పరిష్కార మార్గమని స్పష్టపర్చగలరని ఆశిస్తున్నాం. ఈ సందర్భంలో డాక్టరు చెన్నారెడ్డిగారు తన లోగడ వాదనకు వెనక్కు పోయి ఒక సంవత్సర కాలం యథాతథ స్థ

# బేషరతు రాష్ట్రంపై శ్రీ పంత్‌కు వినతి పత్రం

## సమైక్యవాద కాంగ్రెస్ శాసన సభ్యుల నిర్ణయం

హైదరాబాద్, జూన్ 10: బేషరతు సమైక్య రాష్ట్రాన్ని కోరుతున్న కొంతమంది ఆంధ్ర సమైక్యవాద కాంగ్రెస్ శాసనసభ్యులు శుక్రవారు సమైక్యం అంటే ఏమిటో వివరిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ పంత్‌కు ఒక వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించుకొన్నారు.

శ్రీ పంత్ హైదరాబాద్ పర్యటన సమ్మతం శాసనసభ్యుల ప్రతినిధి వర్గం ఖరారు అయింది. కేంద్ర మంత్రి శుక్రవారం జరిగే చర్చలు అనేకం పరిస్థితిని తెలుసుకోవడంకు ఉద్దేశించినవి కాకుండా సమస్య పరిష్కారానికి దోహదించినట్లయితే బాగా పుంటుందని ప్రతినిధి అన్నారు.

అదేవిధంగా ఏ పరిష్కారమయినా ఉభయ ప్రాంతాల ప్రజల బాగు పరిగణనలోకి తీసుకొన్నదిగా వుండాలని, ఉభయ ప్రాంతాల ప్రజలకు ఆ పరిష్కారం గరిష్ట స్థాయిలో సంతృప్తిని కల్గించేదిగా వుండాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వర్గంవారి వైఖరినా పుష్పట్లు చెబుతున్నారు.

హైదరాబాద్ ఆంధ్ర కాంగ్రెసువాదుల వాయుపుడు శ్రీ బి.వినుబ్బారెడ్డి శ్రీ పంత్‌ను కలవకోరడానికి కోయిలకుంట్ల నుంచి శుక్రవారు రావచ్చునని అనుకుంటున్నారు.

# పంత్ యాత్ర: లచ్చన్న విమర్శ

విజయవాడ, జూన్ 10: మజీర్కి సమస్య పరిష్కారానికి చర్చలు జరుపనలసి భారంలో తీయాంగ సహాయమంత్రి హైదరాబాద్ రావటంతోనల సమైక్యవాద ప్రవర్తనాన్ని ఉధృతం చేయబోతానేనని శ్రీ ఆంధ్రఫ్రంట్ అధ్యక్షవర్గం పక్షుడు శ్రీ గౌతు లచ్చన్న విన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

సమైక్యవాద నినాదం కింద రెచ్చగొట్టే దోరణిలో అనవసరమైన ప్రచారం చేయబోతానికి శ్రీ పంత్ పర్యటనను కేంద్రం అనుమతించిందని ఆయన విమర్శించారు.

## ప్రధాని విమానం రాంచీలో దిగకుండా ఢిల్లీకి తిరుగుప్రయాణం

### వాతావరణ కారణాల దృష్ట్యా

పాట్నా, జూన్ 10: రాంచీలో నిన్న మధ్యాహ్నం అఖిలభారత ఆదివాసివికాస్ పరిషత్ సమావేశంలో ప్రసంగించడం కోసం ప్రధానమంత్రి విమానంలో బయల్దేరి వచ్చారు. అయితే రాంచీవద్ద వాతావరణం పరిస్థితులు విమాత్రం బాగులేక పోవడం వల్ల ప్రధాని ప్రయాణం చేసిన విమానం రాంచీలో దిగకపోయింది. దానితో విమానం ఢిల్లీకి తిరిగి వెళ్ళిపోయింది.

రాంచీనుంచి వచ్చిన టిపోర్ రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ విన్న పాయం కాలం ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు.

## ఎక్సైజు బృందం దాడి: 540 లీటర్ల నాటుసారా స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: ఎక్సైజు శాఖకు చెందిన ప్రత్యేక బృందం బజార్ ఘాట్ ప్రాంతంలోని ఒక యింట్లో దాడి చేసి 540 లీటర్ల దొంగసారాను పట్టుకున్నారు. ఈ సంఘటనలో ఒకనిని అరెస్టు చేశారు. దాడి నిన్న వేకువజామున జరిగింది.

మహబూబ్‌నగర్ వద్ద నాటుసారాను కవాణా చేస్తున్న ఒక కారును ప్రత్యేక బృందం వారు స్వాధీనం చేసుకొన్నారు. సారా తొమ్మిది మోటారు ట్యూబులలో వుంది. ఈ సంబంధంలో ఒక వ్యక్తి అరెస్టు అయినారు.

## కుమారమంగళం పెట్టెగల్లంతు

### పోలీసులకు ఉక్కుశాఖ ప్రతినిధుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 10: గతనెల 31వతేదీన పాలం విమానాశ్రయం సమీపంలో కూలిపోయిన బోయింగ్ 737 విమాన శిథిలాలలో కనిపించిన వస్తువులలో స్వర్గీయ వెనుక కుమారమంగళానికి చెందిన పాటనస్టిటిని తమకు అప్పగించవలసిందిగా ఉక్కు, గనుల శాఖ ఢిల్లీ పోలీసులను కోరింది.

శ్రీ కుమారమంగళం కౌతిక వియోగాన్ని అప్పగించబడ్డప్పుడు ఆయన సామానుల సంగతి విస్మరించడం జరిగిందని ఉక్కు, గనులశాఖ విజ్ఞప్తులవారు తెల్పారు. స్వర్గీయ మంత్రి డిపికెన్ (పెట్టె) ఏ స్థితిలో ఉన్నప్పటికీ దానిని తమ శాఖకు అప్పగించడం వాంఛనీయమని కూడా వారు తెల్పారు.

శ్రీ కుమారమంగళం వద్ద పనిచేస్తూ వచ్చిన ఒక ఉద్యోగి ఈ సందర్భంలో కొందరు పోలీసు అధికారులుకూడా కలుసుకున్నారు.

శ్రీ కుమారమంగళానికి చెందిన వస్తువుల వస్త్రటివి, విమానం కూలినచోట ఆయన భౌతిక కాయంతోపాటు జూన్ 1వ తేదీన ఆదనపు జిల్లా మేజిస్ట్రేట్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ సీనియర్ అధికారుల సమక్షంలో అప్పగించడం జరిగిందని పోలీసు అధికారులు మొన్న తెల్పారు. విమానంలో వ్యక్తిచెందిన మిగతా ప్రయాణికుల మృతదేహాలను, సామాన్లనుకూడా వారి బంధువులు గుర్తుపట్టిన తరువాత అప్పగించడం జరిగిం దన్నారు.

గుర్తించబడని మృతదేహం తాలూకు సామాన్లు, వస్త్రాలు ఇండియన్ ఎయిర్ లైన్స్ ఆఫీసులో ఉన్నాయనీ, పోలీసులకు వాటితో సంబంధం లేదనీ పోలీసు అధికారులు వివరించారు.

విమానం శిథిలాలలో కనిపించిన వస్తువుల వస్త్రటివి ప్రదర్శించడం జరిగిందనీ, మృతుల బంధువులు వాటిని గుర్తించి తీసుకువెళ్ళ వచ్చునవీ ఇండియన్ ఎయిర్‌లైన్స్ వద్ద పోలీసులకు తెలియజేసింది.

స్వర్గీయ కుమారమంగళానికి చెందిన వస్తువు ఏదీ తమ వద్ద లేదని కూడా ఎయిర్ లైన్స్ వంద్ద పోలీసులకు తెల్పింది.

## ప్రతిపక్షాలకు పాక్ ప్రభుత్వం లొంగుబాటు

# బలూచిస్తాన్‌కు అఖిల పక్ష ప్రతినిధివర్గం: భుట్టో ప్రభుత్వం అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 10: పాకిస్తాన్‌లోని ప్రతిపక్షాలు మొన్న కల్లోలభరిత బలూచిస్తాన్‌కు అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి వర్గాన్ని పంపడానికి యిరవాటలో పడివున్న భుట్టో ప్రభుత్వాన్ని ఒప్పించగలిగాయి.

ఆ మొన్న రాత్రి జాతీయ శాసనసభలో ప్రతిపక్షం ప్రవేశపెట్టిన తీర్మానానికి పక్షపాతంగా వ్యాయశాఖా మంత్రి శ్రీ సర్దార్ మొహమ్మద్ జాతీయ శాసనసభలో పై చేరుకు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తొమ్మిది మంది గల ఈ ప్రతినిధివర్గం పక్షుల పేర్లు కూడా ఈ తీర్మానంలో తెలియజేయబడ్డాయి. వీరిలో ఆనాటా పార్టీకి చెందిన, బలూచిస్తాన్ గవర్నర్ పదవినుంచి బర్తరఫ్ చేయబడిన శ్రీ గౌస్‌బక్ష్ బిజెంజో కూడా వారిలో వున్నారు.

పాకిస్తాన్ రేడియో ఈ తీర్మానం గురించి తెలియ జేస్తూ బలూచిస్తాన్‌లో పరిస్థితి గురించి ఈ ప్రతినిధివర్గం రెండు వారాల్లో నివేదిక అందజేయవలసివుంటుందని— పేర్కొన్నది.

ఈ ప్రతినిధివర్గం ఎప్పుడు బలూచిస్తాన్ చేరుతుందో పాక్ రేడియో తెల్పలేదు. శ్రీ బిజెంజోను నేషనల్ అవామీ పార్టీ ఎన్. ఏ. పి. ఆధిపత్యం గల మిశ్రమ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన అనంతరం ఈ రాష్ట్రం భుట్టో అనుకూల ప్రభుత్వం క్రిందికి వచ్చింది.

బలూచిస్తాన్‌కు భుట్టో ప్రభుత్వం పంపిన సేవలు ఎన్. ఏ. పి. అనుకూల గిరిజన ప్రాంతాను ముట్టడించాయనీ, ఆహార సరఫరాకు అవరోధం జరిగించడం వల్ల పలువురు మునుగడ కోసం నానా యాతన పడుతున్నారని ఎన్.ఎ.పి.నాయకులు ఆరోపించారు

పాలక పక్షానికి— ప్రభుత్వానికి చెందిన అక్కులు పంజాబ్‌లో తమ పలుకుబడి విచ్ఛిన్నం చేస్తున్నందుకు నిరసనగా మొన్న 'విషాదదినం' పాటించాలని ప్రతిపక్షాలు సంకల్పించాయి. మొన్ననే ప్రభుత్వం ప్రతిపక్షాల పైకోర్కెను ఆమోదించింది.

## 26 నుంచి కాంగ్రెస్ అధ్యక్షుని విదేశ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 10: కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ జూన్ 26 నుంచి పక్షం రోజులపాటు సోవియట్ యూనియన్, పోలండ్, జర్మనీ, కెనడా పర్యటిస్తారు.

ఆయన భార్య శ్రీమతి విమలాశర్మ, పి. జి. పి. పి. ప్రధాన కార్యదర్శులలో ఒకరు, పార్టీ వారపత్రిక అయిన "సోషలిస్టు ఇండియా" సంపాదకుడయిన శ్రీ అజిత్‌సింగ్ ఆయన వెంట వెడతారు.

శ్రీమతి అమ్మ సాంఘిక కార్యకర్త, మధ్య ప్రదేశ్‌లోని సాంఘిక కంట్రోలు మండలికి అమె అధ్యక్షురాలు.

డాక్టర్ శర్మ సుప్రీం సోవియట్ అధ్యక్షుడు సోవియట్‌యూనియన్ వెడతారు.

## కొండరాజేరులో 84 ఇండ్లు దగ్ధం

శ్రీకాకుళం, జూన్ 10: సాలూరు తాలూకా కొండరాజేరు గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 84 గృహాలు మరియు ప్రాథమిక పాఠశాల పెద్ద ఒకటిలగ్నికి ఆహుతియాయి పరుగులేటు ఆస్తి నష్టం రు. 34 వేల మేరకు ఉంటుందని అంచనా.

అగ్ని బాధితులకు సగటు సహాయంగా రు. 75 లు మాత్రం కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు మంజూరు చేశారు. ఒక్కొక్కరికి పూరు రూపాయల చొప్పున యిచ్చారు.

— — :o:— —

## 17 నుంచి శ్రీమతి గాంధి కెనడా పర్యటన

ఒట్టావా, జూన్ 10: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెలలో కెనడా వచ్చే నట్టుగా, ఆ దేశపెనెట్, కామన్స్‌సభల సమిష్టి సమావేశంలో ప్రసంగిస్తారని ఇక్కడ ప్రకటించారు. శ్రీమతిగాంధి ఈ నెల 17నుంచి హారం లోజులపాటు కెనడాలో పర్యటిస్తారు.

మంత్రివర్గ పునర్నిర్మాణానికి వీలుగా

# యు.పి. మంత్రుల రాజీనామాలు ముఖ్యమంత్రి త్రిపాఠికి అందజేత

న్యూఢిల్లీ, జూన్ 10: యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీతో నిన్న కేంద్రమంత్రులు శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, శ్రీ హెచ్. ఎన్. బహుగుణను విడివిడిగా కలిసికొని, సంప్రతింపులు జరిపారు.

ప్రధానమంత్రి దూత, పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్‌పి సింగ్ కూడా శ్రీ త్రిపాఠీని కలిసికొని, కొంతసేపు సంప్రతింపులు జరిపారు.

శ్రీ త్రిపాఠీ తమ మంత్రివర్గ సహచరులందరినీ తమను ఈ మధ్యాహ్నం కలిసికోవేందుకు ఢిల్లీకి రమ్మని ఆదేశించారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం జరగాలని నిర్ణయించే వక్తంలో శ్రీ త్రిపాఠీ స్వేచ్ఛగా వ్యవహరించడానికి వీలుగా, మంత్రులు తమ రాజీనామాలను యిదివరకే ముఖ్యమంత్రికి అందజేసినట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలో యు. పి. మంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 10: ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నిన్నక్కడ సమావేశమైనది. రాష్ట్రంలోని భారీ రాజకీయ వ్యవస్థ గురించి నాలుగు గంటలపాటు పరిశీలన జరిపి ఏలాంటి నిర్ణయం కైకొనకుండానే సమావేశం వాయిదాపడింది.

మంత్రివర్గం తిరిగి నేడు సమావేశమవుతుంది.

నేటి సమావేశం ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి ప్రధానమంత్రి కలుసుకొని మంత్రివర్గం నిర్ణయాన్ని తెలియజేస్తారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ త్రిపాఠి సమాధానమిస్తూ, ఈ వారంలో శ్రీమతి గాంధితో తాను నాలుగు సమావేశాలు జరిపానని, పెక్కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఈ సమావేశాల సమయంలో చేయబడినాయని, ప్రస్తుత పరిస్థితిలో ఏమి చేయదలచుకొన్నది నిర్ణయించుకొనే బాధ్యతను ప్రధాని తనకే వదిలిపెట్టారని అన్నారు.

ప్రత్యామ్నాయ ప్రతిపాదనలుఏమిటో శ్రీ త్రిపాఠి వెల్లడించలేదు కాని నాయకత్వం మార్పులు, భారీ ఎత్తున మంత్రివర్గంలో మార్పు, స్వల్పకాలం పాటు రాష్ట్రపతి పాలన అనేవి ఈ ప్రతిపాదనలు అని తెలిసింది.

ఈ ప్రతిపాదనలన్నింటి గురించి రాష్ట్ర మంత్రివర్గం నిన్నటి సమావేశంలో చర్చించింది.

స్వల్ప వ్యవధిలో యు. పి. మంత్రి వర్గ సమావేశం రాష్ట్రానికి పెరుగుతున్న ప్రాంతంలో జరగడాన్నిబట్టి పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

— — :o:— —

## విజయనగరం జిల్లా ఏర్పాటుకు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: శాసన సభలో ఆంధ్రప్రదేశ్ పీపుల్స్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ పీకట్ల పరశురామనాయుడు సోమవారం ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం ఆంగీకరించిన విధంగా త్వరలోనే విజయనగరం జిల్లాను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు చాలా పెద్దవనీ, ముఖ్యంగా కొండజాతుల ప్రజలు అధికంగా వున్నారనీ, 85 శాతం వెనుకబడిన వర్గాల ప్రజలేనని, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా వెంటనే ఈ రెండు జిల్లాలను మరిం జిల్లాలుగా చేయవలసిన అవసరం వున్నదని ఆయన నొక్కిచెప్పారు.

## బుచ్చిరెడ్డిపాలెం వద్ద మలిదేవి డ్రెయిన్‌పై కాజ్‌వే

నెల్లూరు, జూన్ 10: కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం వద్ద మలిదేవి మురుగు కాల్వపై హైవేపై "కాజ్ వే" కి ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్య వ్యవహారాల కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరావ్, మొన్న ప్రారంభోత్సవం జరిపారు.

అనావృష్టి నివారణ సహాయ కార్యక్రమం క్రింద దీన్ని మంజూరు చేశారు. దీనికి వ్యయం రు. 20 వేలు అని పేర్కొనబడింది.

జన్మవాడ పుణ్యక్షేత్రానికి నెల్లూరు నుంచి తారు రోడ్డు వేయటానికి రు. 60 వేలు మంజూరు చేయించవలసిందని ఒక విజ్ఞప్తి పత్రంలో, బుచ్చిరెడ్డిపాలెం సమితి అధ్యక్షులు శ్రీ మేజూరు బాలకృష్ణారెడ్డి పంచాయితీ రాజ్య కమిషనరుకు విన్నవించారు. ప్రాథమిక పాటశాలకి సొంత భవనాలు నిర్మించేందుకు రు. 50 వేలు మంజూరు చేయాలని కూడా కోరారు. సమితిలో పాటశాల భవనాలకు అయ్యే వ్యయంలో చాలమంది దాతల్లు 1/3 వంతు విరాళంగా అందజేశారు.

వివిధ శాఖలకు సంబంధించిన గ్రాంట్లు విడుదల కాక పోవటంతో— సమితిసాధారణ గ్రాంట్లనుంచి, రు. 3 లక్షల మొత్తాన్ని అంగీగ్యం, వ్యవసాయం విద్యా, ఇంజనీరింగ్ సాంఘిక సంక్షేమ సత్వర పరిశ్రమ, పంచాయితీ రాజ్య సంబంధమైన పనులకు పెట్టుబడి పెట్టిందని ఆయన తెలియచేశారు. ఇప్పుడు సమితి ఆర్థికక్లిష్ట స్థితిలో పడింది ఆయా శాఖలో డిపార్టుమెంటల్ సంబంధించిన గ్రాంట్లు నిడుదల ఉత్పన్నం చేయవలసిందని కమిషనరుని సమితి అధ్యక్షులు తమ విజ్ఞప్తిలో కోరారు.

ఇనుపాలెం పంచాయితీ అధ్యక్షుడు— సభ్యులు ఒక విజ్ఞప్తి పత్రాన్ని పంచాయితీ రాజ్య కమిషనరుకు సమర్పించారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేసకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రసంగించారు.

శ్రీ కె. వోయ్య, జిల్లా కలెక్టరు, అధ్యక్షత వహించారు.

నెల్లూరు టవునులో దర్గామిట్ట వద్ద గిరిజనుల కొరకు పుద్దేశించిన 36 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆదర్శ కాలనీకి పంచాయితీ రాజ్య కమిషనరు శ్రీ పి. ఎల్. శివరావ్— మొన్న ప్రారంభోత్సవం చేశారు.

(స్వ.వి.)

# కడపలో స్త్రీల కళాశాల

—ఎం. ఎల్. సి.

కడప, జూన్ 10: శుక్రవారం పాత కోర్టు భవనాలలో స్త్రీల కళాశాల ఏర్పాటు చేయబడేట్లు చూడవలసినదిగా శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాకు సంబంధించిన విద్యావిషయక అభివృద్ధి కార్యక్రమాలపై శ్రీ భుజంగరావు యిటీవల కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళితో చర్చలు జరిపారు.

ఆంధ్ర ప్రాంతంలో మహిళా కళాశాల లేని జిల్లా ఒక కడప జిల్లా అని, వచ్చే విద్యా సంవత్సరం నుండి స్థానికంగా వున్న ఒక చారిటీస్ ఆస్తులను ఉపయోగించుకుని రాయలసీమ అభివృద్ధి నిధుల నుండి కూడా సహాయం తీసుకొని, పాతజిల్లా కోర్టు భవనాలలో స్త్రీల కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ లాయర్ కాలేజీలో [illegible] యోట్ తరగతులను, ప్రభుత్వం లా కాలేజీగా మునిసిపల్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేయించాలని, దానికి అనుబంధంగా డిపాజిట్ కూడా కట్టడం జరిగిందని [illegible] మునుపు దూరముగా వున్న ప్రభుత్వ కళాశాలలోని సాయం కళాశాల [illegible] మహిళలు, ఉద్యోగులు పనితి కొరకు [illegible] మధ్యన వున్న పాత కోర్టు భవనాలకు, [illegible] ఆయన కోరారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి [illegible] పాస్టు గ్రాడ్యుయేటు తరగతులను ప్రతిభింపజేయడాన్ని ప్రభుత్వ దృష్టికి తేవాలని ఉపాధ్యాయులకు గృహపనితి కొరకు [illegible] స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

తల నొప్పా?
బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది

"నేను తలనొప్పికి ఎల్లప్పుడూ అనాసిన్ తీసుకుంటాను" అని అంటున్నారు శ్రీ [illegible] లొంబాయిలోని ఒక సింగర్ ఆర్టిస్టు.

బలీయమైనది: అనాసిన్‌లో ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే దారా నివారక పదార్థాలు రాగా ఉన్నాయి. అనాసిన్ నొప్పి నుండి సత్వర నివారణ [illegible]

విశ్వసనీయమైనది: శ్రీ పరశురామం లాంటి అక్షలాది ప్రజలు [illegible] నమ్ముతున్నారు. అది దాదాపు ఇవ్వే సంవత్సరాల నుండి [illegible] విశ్వసనీయమైనది.

జలుబులు మరియు పూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, పళ్ళు నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎత్తుగా [illegible] నొప్పి నివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.


## శ్రీ రాజమల్లు వైఖరి

### జంటనగరాల కార్యాచరణ పంథం ప్రతినిధి ఖండన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10: తెలంగాణా రక్షణకు ధారదత్తం చేసి, తెలంగాణాలో మెజారిటీ ప్రాంతానికి, యిచ్ఛా అధికారాను భుంచేయటానికి వీలైన పరిష్కార మార్గాన్ని తెలంగాణా ప్రాంతపు కమిటీ చైర్మన్ శ్రీ కె. రాజమల్లు మోపించటం చాలా అభిలషణీయంగా ఉంది, అని జంట నగరాల కార్యాచరణ పథం ప్రతినిధి శ్రీ టాకూర్ ప్రభాకర్ వారు పత్రికలకు, ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

తెలంగాణా ప్రజలకి వ్యతిరేకంగా వ్యవహరించడమన్నుకుంటే శ్రీ రాజమల్లు తమ పదవికి—ప్రాంతీయసంఘం అధ్యక్షపదవికి—రాజీనామా యిచ్చి తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవచ్చు. గానీ, తెలంగాణా ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేకంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ఏర్పరచబడిన ప్రాంతీయ సంఘం అధ్యక్ష పదవిలోనే ఉంటూ, అత్యంత వ్యక్తిగతమైన అభిప్రాయానుసారం మాట్లాడటం కేవలం సచ్చి రాజకీయ అవకాశవాదానికి తలలేని మచ్చికుతనక అని, శ్రీ ప్రాదయవాద్ విశేషంగా విమర్శించారు.

ఆయన స్వంత నమితి చెన్నూరు సమితి ప్రజలు కూడా యీ రకంగా తెలంగాణా ప్రయోజనాలను భంగ పరచబూనికి వమ్ము తించారు, అని ఆయన అన్నారు.

ఈ దోరణిని కొన సాగించే ఎడల తెలంగాణా ప్రజలు ఆయనకి తగిన సమాధానం చెప్పగలరని శ్రీ ప్రాదయవాద్ హెచ్చరించారు."

## ఆంధ్ర ప్రాంతంలో ఎం. డి., ఎం. ఎస్. కోర్సులలో సీట్లు

### పెంచాలని తిమ్మారెడ్డి సూచన

హైదరాబాదు, జూన్ 10: ఆంధ్ర ప్రాంతంలో ఎం.డి., ఎం. ఎస్. కోర్సులకు స్థానాలు పెంచాలని మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మొన్న ఇక్కడ సూచించారు.

ఆంధ్ర ప్రాంతంతో పోల్చి చూచినట్లయితే తెలంగాణాలో ఇప్పుడు ఎం. డి., ఎం. ఎస్. కోర్సులకు స్థానాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెల్పారు.

అంతేకాక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కొన్ని శాఖలు లేవనీ, వాటిని ఆ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడమో లేక ఇతర విశ్వవిద్యాలయాలలోని అలాంటి శాఖలలో సీట్లు సమకూర్చడమో జరగాలనీ ఆయన కోరారు.

## తిరుపతికి గవర్నర్ ప్రయాణం

హైదరాబాదు, జూన్ 10: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కుముదాబాయ్‌దేశాయ్ ఈనెల 13వ విమానంలో తిరుపతి వెడతారు. 17వ తేదీవరకు ఆయన దేవస్థానం అతిథి గృహంలో వుండి హైదరాబాదు తిరిగి వస్తారు.

## జాలరుల గ్రామానికి రోడ్డు సౌకర్యం

శ్రీకాకుళం, జూన్ 10: ఇక్కడకు 30 కిలోమీటర్లు దూరంలోగల ధర్మవరం మండలం గ్రామంలో గల జాలరుల సమస్యలు శ్రద్ధతో జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు ప్రసంగించారు. శ్రీకాకుళంనుండి మచిలీపట్నం వరకుగల రోడ్డును మెరుగుపరచడానికి లక్ష రూపాయలు మంజూరయిందని కలెక్టరు చెప్పారు. గ్రామానికి రెండు మంచినీటి బావులను కూడా కలెక్టరు మంజూరు చేశారు. నైలాన్ నూలు నైలాన్ తాళ్లు పగైరాలు 159 మంది జాలరుల బట్టలకు శ్రీమతి కోమలా పురుషోత్తమనాయుడు అందచేశారు. విజయనగరం సహకార సెంట్రల్ బ్యాంకువారు రు. 1180000 లు మేరకు ఋణం మంజూరు చేశారని సహకార రైతుల అభివృద్ధి సంస్థ 25 శాతం సబ్సిడీ ఇస్తుందని ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ చెప్పారు.

(స్వ. వి.)

## శ్రీకాకుళం మహిళాకళాశాల వార్షికోత్సవం

శ్రీకాకుళం, జూన్ 10: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాల దినోత్సవానికి ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఫెర్నాండ్ అధ్యక్షత వహించారు. శ్రీమతి శారదాభాయ్ వెంకటస్వామి విద్యార్థులను సంబోధించి ప్రసంగించారు. విద్యార్థినులు మంచి భార్యలుగా పేరు తెచ్చుకోవాలని, భర్తలను అవినీతినుండి, దురభ్యాసాలనుండి దూరంగా ఉంచాలని శ్రీమతి శారదాభాయ్ కోరారు.

కళాశాలకు సొంత భవనాలులేని పరిస్థితిని గవర్నరు సంబోధారు శ్రీ హెచ్. సి. సరీన్‌కు వివరించడం జరిగింది, కుమారి సుశీలాంబ వార్షికనివేదిక చదివారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినులకోసం హాస్టలు సౌకర్యం కావాలన్నారు. అధ్యాపకులు గృహపనితి కావాలని కోరడం జరిగింది.

శ్రీమతి వేదవతి ప్రభాకరరావు పోటీలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

(స్వ.వి.)

## మోడర్న్ స్టూడెంట్స్ క్లబ్ నూతనకార్యవర్గం

విజయవాడ, జూన్ 10: తారాపేటలోని మోడరన్ స్టూడెంట్స్ క్లబ్‌వారు సర్వసభ్య సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం, పంజాబ్ మాజీమంత్రి శ్రీ గుర్బాంసింగ్ మున్నగువారి మరణానికి సంతాప తీర్మానంచేసి 2 నిమిషాల మౌనం పాటించారు.

అటు తర్వాత వారి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా క్రికెట్ క్రీడాకారుడు మైసూరు కాజ్టన్ శ్రీ ఇ. ఏ. యస్. ప్రసన్నను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా మహమ్మద్ గౌస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. సత్తార్ సంయుక్త కార్యదర్శి బి. వెంకయ్య, కోశాధికారి ఎం. ఏ. రహీమ్ కాజ్టన్ ఎస్. ఏ. సుకూర్ లైబ్రేరియన్ మహ్మద్ మోహినా. శ్రీ రాజలింగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

జై కిసాన్ తో చేయుడు సేద్యం
ఒక రూపాయకు నాలుగు తథ్యం

మీకు కావలసిన రసాయనిక ఎరువులను మీ సమీపంలో జువారి డీలరు వద్ద నుంచి తెచ్చుకోండి. మెరిసే పచ్చని పచ్చని రంగుతో అతని దుకాణం జైకిసాన్ చిహ్నం కలిగివుంటుంది.

జువారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోవా వారి రసాయనిక ఎరువులు

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:
బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లి, నాగపూరు, పూనా, సికింద్రాబాదు.


# పోలీసు శాఖ ప్రమోషన్‌లలో ఆంధ్రులకు అన్యాయం: శ్రీనివాసులురెడ్డి తీవ్ర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూన్10: భారత ప్రభుత్వ రెండవ రాజధానిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటంలో ఆంధ్రులు తృప్తి, పడరని, వారి నాయకులు మేనిఫెస్టో, రాష్ట్ర విభజన ఎంత త్వరగా జరిగితే అంతమంచిదని శాసన సభలో డెప్యుటీ స్పీకర్ ప్రముఖ నాయకుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి నిన్న ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

కాంగ్రెసు వాదులు ముఖ్య మంత్రి పదవికి జరిగే పందెంలో పాల్గొనటమే ప్రధాన ఆశయంగా పెట్టుకున్న ప్రభుత్వాన్ని కూడా ఆయన విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 30 పోలీసు డిప్యూటీసూపరింటెండెంట్స్ వుండగా, వారిలో 19 మంది తెలంగాణా ప్రాంతం వారు, 11 మంది ఆంధ్రప్రాంతంవారు. ఆంధ్రప్రదేశ్ 16 మంది అదనపు పోలీసు సూపరింటెండెంట్లు వుండగా వారిలో 14 మంది తెలంగాణా వారు, కేవలం ఇద్దరే ఆంధ్రప్రాంతంవారు. 1969 లో తెలంగాణా ఉద్యమం అనంతరం తెలంగాణా ప్రాంతానికి చెందిన 21 మంది వర్గిల్ ఇన్‌స్పెక్టర్లను డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ప్రమోట్ చేశారు. కాగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన 11 మందినే ప్రమోట్ చేశారు. అని శ్రీ శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒకే ఒక శరీర వ్యాయామ కళాశాల వుంది. అది తెలంగాణాలో వుంది. ఆ కళాశాలలో 8

# దినఫలం

11-6-1973 సోమవారం
శకం 1895 జ్యేష్ఠమాసం 21

## నూతన వ్యవహారాలకు

జూన్ 11 సోమవారం సాయంత్రం గం. 5.45 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 12 మంగళవారం సాయంత్రం గం. 6.56 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం గం.3.45 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

## ప్రయాణాలకు

జూన్ 11 సోమవారము సాయంత్రం గం. 5.4 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం. 12.40 వరకు నక్షత్రం మంచిదికాదు. (ముద్గర యోగం మంచిదికాదు.) తరువాత సామాన్యం (చత్రయోగం మంచిది). 12 మంగళవారం సాయంత్రం గం. 6.56 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం గం. 3.45 వరకు నక్షత్రం సామాన్యం. (ధ్వజ యోగం మంచిది) తరువాత మంచిదికాదు. (శ్రీవత్స యోగంమంచిది.)
(వర్జ్యముసు, దుర్ముహూర్తమును గమనించవలెను).

**మేషం:-** రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

**వృషభం:-** ఈ దినం మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. కృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**మిథునం:-** వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. విద్యా వైజ్ఞానిక రంగాలలో మీ కృషి రాణిస్తుంది. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

**కర్కాటకం:-** ఇతరుల నిమిత్తంచేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు పెరుగుతాయి. ప్రయాణాలు వాయిదాపడతాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**సింహం:-** వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వివాద కారక్షేత్రాల్లో పాల్గొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

**కన్య:-** అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

(8 వ కాలం తరువాయి)

కరణకు ఎక్కువ ప్రాముఖ్యము ఉన్నదా! అయితే దీనికి డబ్బు ఎక్కడనుంచి వచ్చిన దన్నదే మా ప్రశ్న.

కృష్ణాజిల్లాలో కొద్ది చోట్ల తప్పమిగిలిన చోట్ల గత మూడు నాల్గు సంవత్సరాలుగా గ్రామాలకు ఎక్కడ కూడా విద్యుత్ యివ్వ లేదు. కొన్ని గ్రామాలలో స్థంభాలు పాతి కూడా డబ్బు లేదని వీధి లైట్లు వేయ లేదు. సర్కార్ జిల్లాలో ఖర్చు చేయుటకు డబ్బు లేదా లేక ఖర్చు చేయటం యిష్టం లేదా లేక సర్కార్ జిల్లా ప్రజా ప్రతినిధులకు రాజకీయ నాయకులు యీ విషయాలపై గురించి పట్టించుకోరా!

— — ०:०— —

## నూజివీడు కళాశాల అధ్యాపకుల సమ్మె విరమణ

నూజివీడు జూన్ 10: నూజివీడు ధర్మ అప్పారావు కళాశాల అధ్యాపకులు తమ సమస్యలను సానుభూతితో పరిశీలించగలనని గవర్నర్ సంభోదారు శ్రీ సరీన్ ఇచ్చిన హామీని పురస్కరించుకొని 25 రోజులుగా చేస్తున్న సమ్మెను శుక్రవారం విరమించారు.

ఈ సమస్యల పై శ్రీ సరీన్‌తో హైదరాబాద్‌లో సంప్రదింపులు జరిపిన ఆంధ్ర అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు నూజివీడు అధ్యాపక సంఘం కార్యదర్శి శ్రీ సి. ఎ. ఎస్. నరసింహమూర్తికి పోన్‌ద్వారా శ్రీ సరీన్ యిచ్చిన హామీని అందజేసి సమ్మె విరమించుకునేందుగా అధ్యాపకులకు సలహా యిచ్చారు.

అనుబంధ కళాశాల 6 నెలల జీతాలు బకాయిలు చెల్లించుటకేటుల్లు ఇతర సమస్యలు పరిష్కరించుటకు కాలేజీని లక్నో ప్రభుత్వం స్వాధీనం చేసుకునేటట్లు చూడాలని తరువాత వాగ్దానాలకి అనుగుణంగా రాయలసీమ విద్యార్థులు శ్రీ సరీన్ దీనికుంటూ రు. అధ్యాపకులు ఆశిస్తున్నారు.

— — ०:०— —

## శ్రీ జి. ఏ. రావు

హైదరాబాదు, జూన్ 10: శ్రీ జి. ఏ. రావు, [illegible] పురపాలక సంఘం కమిషనర్ [illegible] జూన్ 18 నుంచి [illegible] మంజూరు అయింది.

పాకిస్తాన్ విమానబలం పూర్వపు అధిపతి ఏర్ మార్షల్ అస్గర్ ఖాన్ ఈ మధ్య అధ్యక్షుడు శ్రీ భుట్టోకు పెద్ద ప్రత్యర్థి అయి కూర్చున్నారు.

"భుట్టోమీద ఆయన ధ్వజం ఎత్తినప్పుడు మొదట అవహేళనకు గురి అయ్యారు. తరువాత దవుర్జన్యాలకు గురి అవుతున్నారు.

సంజాబులో రాజకీయ సభలను పెట్టడానికి వీల్లేదని ఆయనపై ఆంక్ష విధించబడింది. ఆయన సమావేశాలపై కొన్ని కొన్ని సందర్భాలలో సాయుధ దుండగులు దాడులు చేశారు. వీరు పాకిస్తాన్ పీపుల్స్ పార్టీనించి డబ్బులు పుచ్చుకుని ఈ పనికి తలపడినారని అస్గర్ ఖాన్ అనుయాయులు, లేదు వారు అస్గర్ ఖాన్ భుట్టో వ్యతిరేకతని సహించలేక తిరగబడిన జనమేనని ప్రభుత్వవర్గాలవారు అంటున్నారు. 'టెహ్రిక్—ఇ—ఇస్తిక్‌లాల్' పార్టీ అనేవో చిన్న పార్టీకి శ్రీ అస్గర్ ఖాన్ నాయకుడు. ఈ పార్టీకి నేషనల్ అసెంబ్లీలో ఒక్క ప్రతినిధి కూడా లేడు.

అస్గర్ ఖాన్ 1968లో 11 సంవత్సరాలు పాక్ విమాన బలాధిపతిగా పనిచేసిన మీదట రాజకీయరంగంలోకి దిగారు. ఆయన స్వార్థం లేని, నిజాయితీపరుడైన రాజకీయవేత్త అని స్నేహితులు, చపలచిత్తంగల అవకాశవాది అని శత్రువులు అభివర్ణిస్తూంటారు. అయితే అస్గర్ ఖాన్ వ్యూహ రచనలు కొన్ని సారిపాట్లను చేసిన మాట, పాటాత్తుగా కొన్ని కొన్ని సార్లు ఆలోచనసరళిని మార్చేసిన మాట వాస్తవమే. ఆయన ప్రధాన లక్ష్యం భుట్టో అంటే భయాన్ని వ్యతిరేకించడమే.

ఆయనకు నిర్భయుడనే పేరుంది. ఇప్పుడా పేరు నిలబెట్టుకోగల్గుతాడా లేదా అన్నది తేలవలసి ఉంది. తన భావ ప్రకటనా స్వేచ్ఛకు ముప్పువాటిల్లే పరిస్థితిని, తమ రాజకీయ సభలపై ప్రజల భద్రత పేరిట విధించబడిన నిర్బంధాలను ప్రతిఘటించడానికి ఏమి చేస్తారో చూడాలి. ఈ పరిస్థితిలో ఆయన ఏ విధంగా వ్యవహరిస్తారు అనేదాని మీదే ఆయన నిలదొక్కుకోగల్గుతాడా లేడా పాకిస్తానుకు సామాన్యుడైన చేవగల ప్రత్యామ్నాయ నాయకుడు లభించే అవకాశం ఉన్నదా అనేది ఆధారపడి ఉంది.

ఈ మధ్య అస్గర్ ఖాన్ పార్టీ ప్రచార శకటాన్నొకదాన్ని సాయుధ గూండాలు

# భుట్టో మీద అస్గర్ యుద్ధం

లాహోర్‌లో తగులబెట్టి, పార్టీ కార్యకర్తలను చితకబాదారు. దానితో క్రమశిక్షణా పరుడు వోర్పుగలవాడు అయిన ఆయనలో స్వభావానికి విరుద్ధంగా ఆగ్రహం పెల్లుబికింది. గత 17 వెల్లో ఆయన పార్టీ కార్యకర్తలు ఏదుల్లోన్లు సంఘటనలలో ఇది చాలా తీవ్రమైనది.

దానితో అస్గర్‌లో సహనం చచ్చిపోయింది. ఈ సంఘటనలకు కారకులైన వారిని దుమ్మెత్తిపోశారు. హడావుడిగా లాహోర్‌లో వో పత్రికాగోష్ఠిని ఏర్పాటు చేసి శ్రీ భుట్టోను దుయ్యబట్టారు. పాకిస్తానులోని ప్రస్తుతపు పరిస్థితులకు దిగ్భ్రాంతి కలిగించే వో పరిష్కారాన్ని కూడా సూచించారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని ఆక్రోశించారు. రాజకీయాలలో తుపాకి గుళ్లనే వాడుతున్నారని అంచేత దేశం భవిష్యత్తును కూడా తుపాకీ గుళ్లే తేల్చగలవనిపిస్తోందని అన్నారు.

ప్రస్తుతపు ప్రభుత్వం ప్రజాస్వామ్య పరమైన (పరిపాలకుల) మార్పుకు ప్రతిబంధకాన్ని కల్పిస్తోందని ఈ మార్పు తీసుకురావడానికి దవర్జన్య పద్ధతులను యోగించడం వినా మరో మార్గం లేదనీ ఆయన సూచించారు.

ఈ మాటలు రాజకీయవర్గాలలో గొప్ప సంచలనాన్ని కలిగించాయి. అంత వరకూ అస్గర్ ఖాన్‌కు, ఆయన ఉద్యమానికి సిగరంత కూడా చోటివ్వని ప్రభుత్వ ఆజమాయిషిలోని పత్రికలు ఆయన పత్రికాగోష్ఠిని తగు ప్రాధాన్యంతో ప్రచురించాయి. దానితోపాటు పాలకపక్షం వారి తీవ్ర ఖండనలను కూడా వేశాయి.

ఇతర పత్రికలు రాజకీయ నాయకులు అస్గర్ ఖాన్ మాటలు 'విమానబలం అధినేత' చేసిన వ్యక్తి మాట్లాడవలసినవి కావనే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. తనమీద ప్రయోగించబడిన చట్టవిరుద్ధమైన చర్యలతో విసుగెత్తిపోయి నిస్పృహ చెందిన 'అమాయకుడైన' రాజకీయవేత్త చేసిన కేకలే అని అన్నారు.

పీపుల్స్‌పార్టీ నాయకులు అస్గర్ ఖాన్ చర్యలను తీవ్రంగా ఖండించడం మొదలు పెట్టారు. ప్రజలచేత ఎన్నుకొనబడిన మొట్టమొదటి నాయకుడిని సంస్కార రహితమయిన భాషలో తిట్టిపోస్తూ నిరసించారు.

అస్గర్ ఖాన్ గతుక దేశ శ్రేయస్సుకు విరుద్ధమైన తమ కార్యకలాపాలను, దేశాధ్యక్షుణ్ణి విందించడం మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని హెచ్చరిస్తూ పీపుల్స్‌పార్టీ ప్రముఖులు, మంత్రులు నేషనల్ అసెంబ్లీ సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీల సభ్యులు పెద్ద పూరేగింపు జరిపారు. ఒక ప్రతిపక్ష నాయకుడికి వ్యతిరేకంగా పాలకపక్షం పూరేగింపు జరపడం అదే ప్రథమం.

ప్రస్తుతం ప్రజలు ఉన్న 'మూడ్'తో పూరేగింపులు జరిపితే శ్రీ అస్గర్‌ను రక్షించడం కష్టమవుతుందని అందుకే

## సయ్యద్ యూసఫ్ రజా

ఆయన పూరేగింపులు జరపరాదని గవర్నర్ గులాం ముస్తఫాఖాన్ పత్రికా ప్రతినిధులను కోరేసి చెప్పారు. "ఇకనుంచి అస్గర్ ఖాన్ రాష్ట్రంలో బహిరంగ సభలు జరపడానికి వీల్లేదు" అని ప్రకటించారు పంజాబు కమ్యూనిస్టున్న మంత్రి ఇక్బాల్ కర్తారీ.

ఆయనపై అన్ని నేరారోపణలుండగా ఎందుకు అరెస్టు చేసి బహిరంగంగా న్యాయస్థానంలో వివారణకు పెట్టరు? అని రాజకీయవర్గాలవారు ప్రశ్నిస్తున్నారు. ఆయనమీద ఉన్న ఆరోపణలో గుర్తు తెలియని వో విదేశానికి ఏజెంటుగా ఉండటం ఒకటని అధికార వర్గాలు చెబుతున్నాయి.

లాహోర్ సంఘటన తర్వాత కొన్ని రోజులకి సాయుధ వ్యక్తులు లాహోరులో అస్గర్ పార్టీ ఉపాధ్యక్షుడు సేక్ అబ్దుల్ హఫీజ్ ఇంటి మీద దాడి చేసి, ఆయన కుమారుడు సేక్ జావెద్‌నజీర్‌ను కాల్చి చంపేశారు. ఆ మర్నాడు రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు షెహ్రిక్ నాయకుడు రాజా అప్జల్ అనే ఆయన సేక్ హఫీజ్ ఇంటికి వెళుతూండగా కాల్పులు జరిగాయి. ఆయన కారుకు తుపాకి గుళ్లు తగిలాయి.

అస్గర్ ఖాన్‌కు ఇతర షెహ్రిక్ నాయకులకు భుట్టోని వ్యతిరేకిస్తే తీవ్ర పరిణామాలకు గురవుతారనే బెదిరింపు ఉత్తరాలు వస్తున్నాయి. ఏర్ మార్షల్ విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారనడానికి ఇవి నిదర్శనాలని అధికారవర్గాలు అంటున్నాయి. ఇప్పుడు ఆయన ఎట్లా వ్యవహరిస్తారు అన్నది ప్రశ్న.

"ప్రజల దగ్గరికి వెళ్లడానికి మేం మా వ్యూహాన్ని మార్చి కొత్త పద్ధతులను అనుసరిస్తాం" అని ఆయన చెప్పారు. ఆ వ్యూహం ఏమిటో వివరంగా చెప్పలేదు. ఈ మధ్య కాలంలో ఆయన సభలకు జనం బాగా వస్తున్నారు.

పీపుల్స్‌పార్టీకి చెందిన నేషనల్ అసెంబ్లీ సభ్యులు ఏడుగురు అస్గర్ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

ఇంతవరకూ ప్రభుత్వ విధానాలను చక్కగా విమర్శించే విమర్శకుడిగా మాత్రమే అస్గర్ పేరు తెచ్చుకున్నారు. అయితే నైర్మాణం మాట్లాడటం నిశిత విమర్శలు చేయడం మంచి రాజకీయ, ఆర్థిక విధానాలకుగాని, క్రమశిక్షణ గల రాజకీయ పక్షానికిగాని ప్రత్యామ్నాయాలు కావేవు.

తుపాకి గుళ్ల గురించి, దవర్జన్య పద్ధతుల గురించి ఆయన అన్న మాటల వల్ల మంచికన్నా చెడే ఎక్కువ జరిగింది. ప్రజాస్వామ్య ధర్మంలో నమ్మకంగల వాడిగా వున్న పేరు చెడిపోయింది.

అనుభవజ్ఞుడు, శక్తిమంతుడు అయిన శ్రీ భుట్టో నాయకత్వానికి ప్రత్యామ్నాయ నాయకుడిగా రాజకీయంలో వండిన అస్గర్ ముందు ముందు ఏ విధంగా యుద్ధం సాగిస్తారో చేసి చూడాలి.

(ఆ ఫీ.)

# గొట్టపు బావుల పేరిట జరుగుతున్న అవకతవకలు

అవనిగడ్డ, జూన్ 10: మాజీ పార్లమెంటు సభ్యులు అవనిగడ్డ పంచాయితీ సమితి భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ యం. వెంకటస్వామి ఒక ప్రకటన ద్వారా యీ దిగువ వివరాలను తెలియజేస్తున్నారు.

1973—74 లో కోస్తా జిల్లాలలో పైసా కూడా విద్యుదీకరణ పథకాలు క్రింద ఖర్చు పెట్టరాదని ప్రభుత్వం ఉత్తర్వు వేసినట్లు పత్రికలో వేసిన వార్త చదివాను. కోస్తా జిల్లాలకు అంతకన్నా ఎక్కువ అన్యాయం జరుగుతుందని యీ క్రింది వివరాలనుబట్టి తెలియగలదు.

1972—73 లో అత్యవసర ఆహార ఉత్పత్తి పథకము క్రింద కేంద్రప్రభుత్వము ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. ఈ పథకం క్రింద క్రొత్తగా గొట్టపు బావులు వేయదలచిన వారికి విద్యుత్ సరఫరా చేయాలి. ఇందుకు గాను ఏ గ్రామములోనైనా సరే కొత్తగా గొట్టపు బావులు వేయదలచుకొంటే బోరు ఒకటికి రు. 3 500 లు ఖర్చుతో ఎస్టిమేటు తయారు చేసి లాభదాయకమైన పద్ధతిలో విద్యుత్ సరఫరా చేయవచ్చునని పథకము యొక్క ప్రధాన సూత్రం. కాని హైదరాబాద్‌లో విద్యుత్ సౌధలో ఉన్న అధికారులు 70—71, 71—72 సంవత్సరాలలోను ఆటుతరువాత కూడ యీ పథకం క్రింద కాకుండా మామూలుగా వేసుకొన్నటు వంటి బోర్లను జిల్లా వారిగా లెక్కలు వేయించి 20 000 యిరువది వేల బోర్లు వేయించినట్లు గాను వాటికి విద్యుత్ సరఫరా చేసినట్లుగాను అందుకు గాను అయిన ఖర్చుకు గాను యిప్పుడు కేంద్ర ప్రభుత్వం యిచ్చిన ఏడు కోట్ల రూపాయలు జమకట్టి యీ డబ్బును మాత్రం జీతాలు క్రింద యితర పథకాల క్రింద వాడుకోవటం జరిగింది. స్థానికంగా జిల్లాలో వున్న విద్యుత్ అధికారులు యీ కొత్త పథకం క్రింద కొన్ని పథకాలు తయారు చేసినప్పటికీ డబ్బు లేదు అంతా ఖర్చు అయిపోయిందని తిరుగగొట్టడం డబ్బు లేదని ప్రారంభించిన పథకాలు కూడా ఆపు చేయటం జరుగుతున్నది. అవనిగడ్డ సమితిలో పిట్టలంక అనే పథకం క్రింద 120 గొట్టపు బావులకు షుమారు వాల్టులక్షల యాభదివేల రూపాయలతో పథకం మంజూరు చేసి పని ప్రారంభించి యిప్పుడు డబ్బు లేదని ఆపేయటం జరిగింది.

అందువల్ల విద్యుత్ బోర్డు వారు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కేంద్రప్రభుత్వం వారు యిచ్చిన ఏడు కోట్ల రూపాయలు కొత్తగా గొట్టపు బావులు వేసి వాటికి విద్యుత్ సరఫరా చేయవచ్చా లేదా పాత వాటిని లెక్కలలో చూపించి యీ డబ్బు యితరత్రా ఖర్చు పెట్టటకు ఉద్దేశించబడినదా?

1970—71, 72—73 సంవత్సరాలలో ఆహారోత్పత్తి తక్కువగా ఉన్నది గనుకనే యీ పథకం క్రింద కొత్త గొట్టపు బావులు వేసి అత్యవసర పద్ధతిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరగాలనేది కేంద్రం యొక్క ఉద్దేశము. కాని అందుకు విరుద్ధంగా మన రాష్ట్రములో డబ్బు వినియోగించటం జరిగింది. కృష్ణాజిల్లా కలెక్టరు మా భూమి తనఖా బ్యాంకి క్రింద గల గ్రామాలలో దాదాపు 160 విద్యుత్ పంపుసెట్లకు యీ పథకం క్రింద విద్యుత్ యిస్తారు గనుక బ్యాంకి వారు రైతులకు వెంటనే పంపుసెట్లు కొనుటకు అప్పులు మంజూరు చేయాలని పదేపదే వ్రాయటం జరిగింది. తీరా యిప్పుడు విచారిస్తే యీ పథకాల క్రింద డబ్బు లేదని విద్యుత్ శాఖవారు అంటున్నారు. అందువల్ల యీ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారు ఒక అధికారిని పంపించి విజం తెలుసుకోవాలని కోరుతున్నాను.

ఒక ప్రక్కన యీ ఆహార ఉత్పత్తి పథకం క్రింద డబ్బు లేదంటూ తెలంగాణాలోని ఖమ్మం జిల్లాలో యీ సంవత్సరం జూన్ ఆఖరులో 50 గ్రామాలకు విద్యుత్ అత్యవసర పద్ధతి మీద యివ్వాలని నిర్ణయించి పని ప్రారంభించి వరుసగులు తీయిస్తున్నారు. ఆహార ఉత్పత్తి పథకాలకంటే (గ్రామవిద్యుద్దీ

(మిగతా 1వ కాలంలో)

# ఆకాశవాణి

12-6-1973
మంగళవారం

## హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి పంట 7.15 నాదస్వరం 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 సంకీర్తనం

మ. 12.05 గానసుధ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 పనితాణి

సా. 5.30 బి. రామాంజనేయులు నాదస్వరం 5.55 సుభసంహారం 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామ సీమలు 6.5 సేద్య సమాచారం 7.00 అనగ అనగ కిధానిక 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.40 రైతులకు సూచనలు 7.45 చిత్రసీమ 8.00 విజ్ఞానం విస్తు పోయింది. 830 రాష్ట్రంనుంచి ఎగుమతులు 8.45 లలితసంగీతం 9.15 గీతభారతి 10.00 మళ్లీ విందాం

## హైదరాబాద్—బి

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనాం 7.05 లలితసంగీతం 7.30 ఫిల్మ్‌గానే 7.50 విద్యార్థి లోకం 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రసీమ 9.00 చందా హుస్సేన్ పారంగి

మ. 1.45 కల్యాణిరాయ్ సితార్ 2.00 ఫిల్మ్‌గానే 2.20 ఫిల్మ్‌గానే 2.30 స్త్రీలకు

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 చిత్రసీమ 7.05 కర్ణాటకసంగీతం 7.50 క్రీడాలోకం 8.05 తులసీదాస్‌జీ 8.25 నారాయణ వ్యాస్ 9.00 నైరంగ్ 9.30 చందాహుస్సేన్ పారంగి 9.45 నైరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాంగుసులు 6.55 ప్రబోధ గేయం 7.15 ఎ. కె. సి. నటరాజన్ క్లారినెట్ 7.40 ప్రాంతీయ వార్తలు 8.20 వి. సుబ్బులక్ష్మి రావు వయొలిన్

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 వయొలిన్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 పనితాణి 2.10 చిత్రతరంగిణి

సా. 5.30 హైదరాబాద్‌వలె 5.55 సుభసంహారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.20 లలితసంగీతం 6.30 పురాణ కాలక్షేపం 6.45 కబుర్లు 6.55 సేద్య సమాచారం 7.00 రమామాధురి 7.15 పంట సీమలు 7.40 ధరలు, వాతావరణం 7.45 యువభారతి 8.00 నాటిక 8.20 యువభారతి 9.45 లలితసంగీతం 10.00 ఎం. బాలమురళీకృష్ణ 10.30 ప్రసార సమాప్తి

## మద్రాసు—ఎ

416.7 మీటర్

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.25 మెల్లిస్పై 7.45 వి. సుబ్రహ్మణ్యం 9.04 చిత్రగానం

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 సావిత్రి సత్యమూర్తి 12.50 టి.సీల 1.04 స్త్రీకు 1.30 చిత్రగానం 2.10 వాద్యగోష్ఠి 2.30 సావిత్రిసత్యమూర్తి 3.04 టి. కే వెంకట్రామన్

సా. 5.04 సేలం ఎస్. జయలక్ష్మి 6.05 చిత్రగానం 6.15 వాద్యగోష్ఠి 7.00 చిత్రగానం 7.25 గ్రామీయ కళా 8.05 రాగం, తానం పల్లవి 9.15 మెల్లిస్పై 9.30 నాటిక 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 ప్రసారసమాప్తి.

## ప్రతి వ్యవసాయము — రైతుల అవస్థలు

ఆర్యా, షుమారు 4 సంవత్సరముల నుండి ప్రతి వ్యవసాయము మెట్ట ప్రాంత రైతులు సెప్టెంబరు నెలలోను, మాగాణి ప్రాంత రైతులు వరి తరువాత నవంబరు— డిశంబరులోను వేయుచున్నారు. వరి కన్న ఎక్కువ పురుగులు, పీడలు ప్రత్తికి వచ్చును. మందులకు షుమారు ఎకరాకు 500 లు ఖర్చు పెట్టవలసి యుండును. ప్రత్తి కోతలు అయిపోయి ప్రత్తి ఇంటికి వచ్చినదా కొనటానికి వచ్చే వ్యాపారిలేడు. రైతులకు ప్రత్తిని నిల్వయుంచు సౌకర్యములు లేక తెల్లరంగు, ఎర్రరంగుగా మారుచున్నది. వ్యవసాయశాఖవారిని అడిగితే పశ్చిమ గోదావరి జిల్లా తణుకులోని అక్కమాంబా టెక్‌స్టయిల్స్ దగ్గరకు తీసుకొనిపోమని చెప్పుచున్నారు. చిన్న రైతులకు చాల కష్టమగుచున్నది. ప్రత్తి పంట మీద బ్యాంకుల వారు అచ్చటచ్చట అప్పులు యిచ్చి యున్నారు. వారికి ఎలాగ తిరిగి చెల్లించాలో అర్థము కావటము లేదు. పెట్టిన పెట్టుబడి తిరిగి రాక చాల అవస్థగా వున్నది. సరైన మార్కెట్టు చూపలేని వ్యవసాయశాఖ, ప్రత్తి పంట విస్తీర్ణముకై ఎందుకు తొందరపడి ప్రచారము చేయుచున్నదో అర్థము కావటము లేదు.

పాలడుగు వెంకన్న,
కాట్రావుల పల్లి,
తూ. గో. జిల్లా.

## పరిష్కారం లేని వ్యవహారం

ఆర్యా, ప్రభుత్వము వారు హరిజనులకు, షెడ్యూల్డ్ కులముల వారికి ఇండ్లు కట్టి ఇచ్చు ఏర్పాటు చేసి ఉన్నారు. కొన్ని స్థలములందు ఇండ్లు కట్టి ఇచ్చినారు. మా వూరిలో అనగా పాచ్చపల్లె గ్రామములో యానాది సంఘమువారు ఇండ్లు కట్టు నిమిత్తము ఒక స్థలమును నిశ్చయించి కొంతలు చేసి రాళ్లను కూడా వేసినారు. వూరిలో పెద్దమనుషులమని చెప్పుకొనువారు ఏనిచేతో కాగితములు

# పాఠకులలేఖలు

అడ్డుగా ఆ వ్యవహారమును ఇప్పటికి బదు సంవత్సరముల నుండి నిలిపి వేయుట చాలా హాస్యాస్పదముగా ఉన్నది. కనుక ప్రభుత్వము దీనిని విచారించి త్వరలో వాళ్ళకు ఇళ్ళు కట్టి ఇవ్వగలరని ఆశించు చున్నాను.

పాన్నపల్లి వెంకటరామకృష్ణ,
పాన్నపల్లె,
రేపల్లె (తా) (గుం. జి.)

## మా ఊరి సమస్య

ఆర్యా, తేది 28—5—73 నాటి ఆంధ్రపత్రికలో "మా వూరి సమస్య" క్రింద ప్రచురితమైన "మరుగు లేదు" లేఖ చదివి నవ్వాలో, విచారించాలో తోచ లేదు. ఎందుకనగా సిటీ బస్‌డిపోలో స్త్రీలకు ప్రత్యేకమైన మరుగుదొడ్డి, విశ్రాంతి గది, ఇంకా ఎన్నో సౌకర్యాలు ఉన్నా ఆమె ఏ సౌకర్యం లేదని వ్రాయడం చాలా విచారకరం.

కటకొండ గోపాల్ గుప్త,
కేరాప్ కె. రాంచెంద్రయ్య సన్స్,
జనరల్ మర్చంట్,
షాద్‌నగర్.

## శ్రీ సరీన్ పరిపాలన

ఆర్యా, అధికార వాంచతో దేశానికే యువద్రవం గల్గించే నేటి రాజకీయ నాయకుల కంటే, స్వేచ్ఛ,ధర్మం,న్యాయం గల్గించే శ్రీ సరీన్‌గారి ప్రభుత్వమే బాగున్నది. ఈ పరిపాలనే ఆంధ్రులు ఇంకొక సంవత్సరమైనను పొడిగించమని మన రాష్ట్రపతి శ్రీ గిరి గార్కి విన్నవించుకొంటున్నాను.

ఎస్.హెచ్. సేర్ షా,
4/324 పేట,
నంద్యాల.

## రివిన్యూ స్టాంపుల కొరత

ఆర్యా, మా గ్రామములో రివిన్యూ స్టాంపులు వారం, పది రోజుల నుంచి

## గోల్కొండ ఎక్స్‌ప్రెస్

ఆర్యా ది 27—5—1973 న విజయవాడ నుండి ఉదయము 6 గంటల గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో మూడవ తరగతి టిక్కెట్లతో పెండ్లివారిబృందంతో ఖమ్మంవరకు ప్రయాణం చేయవలసి వచ్చినది. బండిలో 1 గంటవరకు కాసీగాని సీటు గాని లభించ లేదు. బారరుని ఎవ్వరిని పలకరించి అడిగినా అక్కడకు వెళ్ళి తీసుకోండి అంటున్నారు. (అనగా లెట్రిన్ దగ్గరన్న మాట) స్టాండుపై పెట్టి అమ్ముచున్నారు. జనం గుమిగూడి వారు, కాఫీ అందిన వారికి అందుతుంది. పిల్లలకు స్త్రీలకు వృద్ధులకు అందుట లేదు. అటు ఇటు రాస్తా బంద్ అయినది. లెట్రిన్‌లోనికి పోయేందుకు కూడా దారి లేదు. బారరు హడావుడిగా ప్లేట్లలో టిఫిన్లు కాఫీలు తీసుకొని వెళ్లు చున్నారు. థర్డ్‌క్లాసు ప్రయాణీకుడు పలుకరించినా పలుకడు. అదే ఫస్టుక్లాసులోని వారు పిలిచి పిలవకముందే సార్! ఏమి కావాలి సార్ అంటూ ఒకటికి పదిసార్లు తిరుగు చుంటారు. అందరు ఫస్టు క్లాసులో ప్రయాణించుటకు వీలుండదు కదా! కనీసం మూడవ తరగతి ప్రయాణీకులు ప్రయాణించే బోగీలోకి కూర్చున్న సీట్లవద్దకు కనీసం కాఫీ అయినా పట్టలయి చేయుటకు కట్టుదిట్టమయిన ఏర్పాటు చేసి కాఫీప్రియుల అవస్థలను తొలగించగలరని కోరుచున్నాను.

వీలున్నచో రెస్టారెంటు కారు నడిపించ ప్రార్థన.

జె. సూర్యనారాయణ,
ఇం. నెం. 4—32—5,
భీమనవారి పేట,
విజయవాడ—1.

## హక్కులను కాపాడుకున్న పోలీసులు

ఆర్యా కేంద్ర ప్రభుత్వము అవలంబించుచున్న నియంతృత్వాన్ని అడ్డగించిన ఉ. ప్ర. పోలీసులు ఆగ్రహులై— ఆవేశపరులై లక్నో యూనివర్శిటీని నాశనం చేసిన విద్యార్థులను అడ్డగించిన పోలీసులు విజయం పొందలేకపోవచ్చును. కాని అంత మాత్రాన అధికారముచేతిలో ఉందని పోలీసులపై అదాండాలను మోపితే మాత్రము ఆత్మ విశ్వాసమున్న ఎవ్వరును సహించి పూరుకొన లేరు. ప్రాణాపికన్నా తెగిస్తారు గాని మాన వత్వమున్న వారెవరునూ నిందలను సహించలేరు.

ఎంత మాత్రాన పోలీసులకు— విద్యార్థులకు ఏదో సంబంధాలు కలిసినా చేతిలోనే ఉన్నారు కదా యని పోలీసులపైకి మిలటరీని పంపి వారిని నిరాయుధులను చేయాలని ఆకారణంగా తలిస్తే కేంద్రానికి తగిన గుణపాఠాన్ని నేర్పారు. ఈ విషయము చాలా అభినందించవలసిన విషయము. నియంతలను అపుడపుడు ఈ తీరున అడ్డగించకపోతే నియంతృత్వం మరీ దారుణమై పోతుంది.

కేంద్ర ప్రభుత్వ దృష్టిలో దేశాన్ని పాలించేది మిలటరీ అని మాత్రమే. రాష్ట్రాల పోలీసులు అటువంటివారనే భావం లేకుండా పోయింది. మిలటరీ పట్ల గౌరవం దానికుంటే పోలీసుల

# మా ఊరి సమస్య

## చౌక ధర దుకాణాలు

(10వ .లు బహుమతి పొందిన లేఖ)

లక్ష జనాభా గల శంకట్టణంలో చౌక ధర బియ్యం దుకాణాలు 3, 4 మా తమే వున్నాయి.

కొండ విశ్వనాథం గుప్త, కేరాప్ బి. వర సింలు, ఇం. నెం. 3—8—56, పాత అనువత్రి లోడ్డు, రామమంద

శ్రేష్ఠమైన ...

బియ్యం మరలు, పిండిమరలు, డిసింటిగ్రేటరు, కాఫీగ్రైండర్లు, రోస్టర్లు, రోటరీ & పింటో ఆయిల్ మిల్లు, మెకానికల్ పార్టింగ్ హోమర్లు, డిహార్డికేటర్లు, డిస్టిల్డ్ వాటరు ప్లాంటు, పర్మనెంటు (సేమియా) & మిక్చింగ్ మిషీనులు, పాతయినుము & రాడ్ యినుము పుల్లీలు కపుంటన్ స్పిన్నింగ్ బాల్ బేరింగులు & బ్లాకులు, రింగు ఆయిల్ బేరింగులు & బ్లాకులు, 8'×3'×220 P. S. షిట్లు, రబ్బర్, ప్రెస్ & స్పాన్ బ్రాండ్ 100% ప్యూర్ హెర్ బెల్టింగులు, వగైరా లకు మాతో సంప్రతింపండి.

**NAVINCHANDRA & CO.,**
18, LINGHI CHETTY STREET,
MADRAS—1.
(టెలి వెంబరు : 24595.)

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

### నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ

### టెండరు నోటీసు నెం. 2/73-74

ఈ దిగువ సూచించిన పనులకొరకు సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే కాకినాడ, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు తేది 3.7.73న సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడి అదే రోజున సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును.

| వ.నెం. | పని పేరు | టెండరు విలువలో 1% ఇరీదు | టెండరు ఫారం ఇరీదు | కాంట్రాక్టు కాలపరిమితి | అప్పుడైన రిజిస్టర్డు కంట్రాక్టర్లు |
|---|---|---|---|---|---|
| 1. | నాగార్జునసాగర్ కుడి కాలువపై కి. మీ. 94.448 (పై 58/5 + 330) వద్ద, ఇన్‌లెట్ మరియు అవుట్ లెట్‌కు డైవర్షను చానలు త్రవ్వుట. | రూ. 11050 | రూ. 31-00 | 9 నెలలు | అర్హులగు |

(ii) చేసిన పని విలువ నుండి ఏడువ్వర శాతము తదుపరి సెక్యూరిటీ డిపాజిట్‌గ బిల్లులనుండి పట్టుకొనబడును.

(iii) టెండరు ఫారముల కొరకు దరఖాస్తు, తేది 20.6.73 లోపున యీ ఆఫీసునకుగాని కెనాల్స్ డివిజను, నెరికల్లుగాని, చేరులగూడ పంపవలెను.

(iv) టెండరు ఫారముల తేది 25.6.73 నుండి 29.6.73 వరకు పై ఆఫీసులో, పనిచేయు దినములలో ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఇవ్వబడును.

(v) కాంట్రాక్టు ఫారము — లంప్‌సమ్.

(vi) టెండరు ఫారముల తేదీదు, పే అండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్ల వారి పేర ఏ గవర్నమెంటు బ్యాంకులోనైనా నూ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నరసరావుపేటనందు చెల్లింపబడునట్లు డ్రాఫ్టు కొని, పదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

(vii) టెండరు షెడ్యూలును కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు, మొదటి లేక రెండవ లేక మూడవ తరగతి క్రింద రిజిస్టరు చేయుంచుకున్నవారై ఉండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రముల నకలును టెండరు ఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

గమనిక:— నాగార్జునసాగర్ లేక్ ఇంజనీరు (కాలువలు) వారి వద్ద రూ. 50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించినవారు పైన పేర్కొనబడిన యన్నిట్లు మరి డిపాజిట్‌లో 2/5వ వంతు మాత్రమే చెల్లించి చాలును. చేసిన పని విలువలో మూడువ్వర శాతము చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లులనుండి పట్టుకొనబడును.

(సం.) కె. పి. రామస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిలు,
కారెంపూడి, పల్నాడు తాలూకా, గుంటూరు జిల్లా.

కారెంపూడి,
తేది.1—6—73

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు

### లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రికల్ స్కీము

### టెండరు నోటీసు

Tender Specification No: 18/L /SE/Poc/73-74
Proceedings No. SE/Poc/LS/AE/JF 13/71 7 Dated 31-5 1973

ఈ కింద తెలిపిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పవర్ కెనాల్స్ సర్కిల్, సీలేరు (పోస్టు), విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు 18-7-73 మ. 3 గంటలవరకు సీలువేసిన టెండర్లను కోరుతున్నారు. టెండర్లు 18-7-73 తేదీన సా. 4-00 గంటలకు (భారత కాలమానప్రకారం) హాజరైన టెండరర్లు లేక వారి అనుమతిపొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

| వ. నెం. | పని పేరు | పనియొక్క సుమారు విలువ | టెండరు ఫారముల ఇరీదు 3 సెట్లు టాక్సుతోసహా | ధరావత్తు | కాంట్రాక్టు కాలపరిమితి | కాంట్రాక్టు విధానము | టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తు స్వీకరించు ఆఖరుతేది |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మోతుగూడెం వద్ద ప్రాజెక్టు హౌస్ నిర్మాణము. | రూ. 2,00,000 | రూ. 10-30 | రూ. 5,000 | 12 నెలలు | ఎల్. ఎస్. | 28-6-73 |

టెండరు షెడ్యూళ్ల కొరకు ప్రాతపూర్వకమైన దరఖాస్తులతోపాటు ప్రాజెక్టు అకౌంట్సు ఆఫీసర్, లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, మోతుగూడెం, ఆంధ్రప్రదేశ్ వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సీపట్నం విశాఖపట్నంజిల్లా, ఆంధ్రప్రదేశ్ లేక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీలేరు, విశాఖపట్నంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో వర్తకునుటకు వీలుగా టెండరు ఫారముల ఖరీదుకు డ్రాచేసిన డిమాండ్సు డ్రాఫ్టుల జతపర్చినంపవలెను. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీలేరుమీద డ్రాచేయబడిన డిమాండు డ్రాఫ్టు అయితే బ్యాంకు కమీషనును నిమిత్తము రు 1-00 అదనంగా చెల్లించవలెను.

లేనిపక్షంలో ఈ డబ్బును రొకముగా ప్రాజెక్టు అకౌంట్సు ఆఫీసర్, మోతుగూడెం (వయా) సీలేరు, ఖమ్మంజిల్లా, (ఆంధ్రప్రదేశ్) వారి ఆఫీసులో చెల్లించి, క్యాషరసీదును టెండరు షెడ్యూళ్లకొరకు దాఖలు చేయు దరఖాస్తుకు జతపర్చవలెను.

టెండరు షెడ్యూళ్ల కొరకు, డిమాండు డ్రాఫ్టుగాని లేక క్యాషరసీదుగాని పై తెలిపిన విధంగా జతపర్చనివిడల సదరు దరఖాస్తులు పరిశీలించబడవు. మనిఆర్డర్లు, చెక్కులు టెండరు షెడ్యూళ్ల నిమిత్తం ఆమోదించబడవు. టెండరు షెడ్యూళ్లు 2—7—73 నుండి అన్ని పనిరోజులలో నూ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి ఆఫీసు, పవర్ కెనాల్ సర్కిల్, సీలేరు, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి పొందవచ్చును.

టెండరు షెడ్యూళ్లమన్నయింగాగాని లేక తమ గుర్తింపబడిన ఏజెంట్లద్వారాగాని పొందవలెను. దరఖాస్తుదార్లు ప్రత్యేకంగా తమ దరఖాస్తులో కోరవిడి టెండరు షెడ్యూళ్లు పోస్టులో పంపబడవు. పోస్టు ద్వారా టెండరు షెడ్యూళ్లు పొందదలచినవారు టెండరు షెడ్యూళ్ల ఖరీదుతోపాటు రు. 5 (ఐదు రూపాయలు మాత్రం) అదనంగా చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్లు పోస్టులో పంపినపుడు, అవి చేరకున్నను లేక, చేరుటలో ఏదాంటి జాప్యం జరిగినను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డుకు ఎంతమాత్రము బాధ్యత ఉండదు.

ఎట్టి అక్షరములోనూ టెండరు షెడ్యూళ్ల ఖరీదు తిరిగి యివ్వబడదు. టెండరు ధరావతు మొత్తమును పెంచుటకు లేక తగ్గించుటకు పెంచవలసిన అక్షరతును లోబడియుండును. సీలేరు, వాల్తేరు— విజయవాడ సెక్షన్‌లో (దక్షిణ మధ్యరైల్వే), నర్సీపట్నంలోర్డ్ రైల్వేస్టేషనుకు 151 కిలోమీటర్ల దూరమునగలదు.

ఆలస్యంగా అందిన టెండర్లు మరియు డిపార్టుమెంటు సరఫరా చేసిన ఫారములలో లేని టెండర్లు నిరాకరించబడును. కావలసిన ఇతర సమాచారమును సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి ఆఫీసు, పవర్ కెనాల్ సర్కిల్, సీలేరు (పోస్టు), విశాఖపట్నంజిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీసు, లిలింగ్ డివిజన్, సీలేరు వారి నుండి పనివేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

టెండరు నోటీసు దాఖలు చేయుటకు అధికారముగలవారిచే కారణము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లు నిరాకరించు హక్కు రిజర్వు చేయబడినది.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
పవర్ కెనాల్ సర్కిల్, సీలేరు,
లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము.

# ఆదరణీయ మహానేత, సాహిత్య ప్రచారక శిఖామణి

## పెద్దాపురం వర్ధంతి సభలో శ్రీ శంభుప్రసాద్‌కు శ్రీ వేదుల జోహార్లు

పెద్దాపురం, జూన్ 10 : ఆంధ్రపత్రిక సంపాదకులుగా విలువైన సాహితీ సేవ చేసిన శ్రీ శివలెంకశంభుప్రసాద్ ఆంధ్రుల ఆదరనీయమహానేత పటిష్ట సాహిత్య ప్రచారక శిఖామణి అని శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి ఆయన దివ్య స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ వారి పెద్దాపురంలోని ఉపగ్రంథాలయం అధ్వర్యాన, జరిగిన శ్రీ శంభుప్రసాద్ ప్రథమవర్ధంత్యుత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ వేదుల ఇంకా ఇలా అన్నారు:

భారత స్వాతంత్ర్య సమరకాలంలో ఆటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య సమాదరణతో "ఆంధ్రపత్రిక" నిలవగలిగిందంటే, మరి అది శ్రీ శంభుప్రసాద్ సంపాదకత్వం దక్షతకు నిదర్శనం. "ఆంధ్రపత్రిక" స్థాపకులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు ఒక పడిలో శ్రీ శంభుప్రసాద్ ఆ పత్రికను, 'భారతి'ని కూడా తీర్చిదిద్ది ఆంధ్రజాతికి, ఆంధ్ర సారస్వతానికి అకుంఠిత సేవ చేశారన్నారు.

నిష్కపటి, నిరాడంబరుడు, సహృదయుడు, దయామయుడు అయిన శ్రీ శివలెంక శంభుప్రసాద్ జీవిత చరిత్ర నేటి యువకులకు ఆదర్శప్రాయమై, వారిలో అభ్యుదయ భావాలు రేకెత్తించి, వారిని అభివృద్ధిపథాన నడిపించగలదనే తాను ఆశిస్తున్నట్టు శ్రీ సత్యనారాయణ శాస్త్రి అభిప్రాయపడ్డారు.

శ్రీ జ్ఞానానంద కవి ఉపన్యసిస్తూ సంస్కృతి—సంస్కారం దేశానికి ఎంతో ముఖ్యమని, మరి వాటి ప్రచారానికి పత్రికలు చాలా అవసరమని అలాంటి ఆదనకాన్ని "ఆంధ్రపత్రిక ఎంతగానో తీర్చిందని అన్నారు.

శ్రీ శివలెంక శంభుప్రసాద్ ఆంధ్రదేశానికి ఏనలేని సేవచేశారని శ్రీ జ్ఞానానందకవి తమ భక్త్యంజలి ఘటించారు.

"ఆంధ్రపత్రిక" ద్వారా ఆంధ్ర జాతికి రాజకీయ పరిజ్ఞానాన్ని, "భారతి" ద్వారా ఆంధ్రసారస్వతానికి అద్భుత ప్రచారాన్నిసాధించి పెట్టిన "విశ్వదాత" శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, శ్రీ శివలెంక శంభుప్రసాద్ వరవడిలో శ్రీ శివలెంక రాధాకృష్ణ— శ్రీ నాగేశ్వరరావులు "ఆంధ్రపత్రిక" "భారతి"లను ఆంధ్రుల అభిమానం ఇంకా ఎక్కువగా మూరగొనేట్టు నడుపుతారనే తాను ఆశిస్తున్నట్టు శ్రీ జ్ఞానానందకవి అభిభాషన.

1938—47 సంవత్సరాల మధ్య శ్రీ శంభుప్రసాద్ ఎంతో ధైర్య—స్థయిర్యాలతో మేరు సమానదీరత్వంతో "ఆంధ్రపత్రిక"ను నిర్వహించి, దేశ గౌరవాన్ని, జాతి ఆత్మాభిమానాన్ని కాపాడారని ఆయన అభిభాషించారు.

ఆంధ్రజాతికి అనేక రంగాలలో ఋణం తీరని సేవ చేసిన శ్రీ శివలెంక శంభుప్రసాద్, కార్యదీక్షాపరుడైన నేటి యువకులకు "ఆదర్శ మూర్తి"గా కలకాలం అలరారుతారని శ్రీ జ్ఞానానందకవి అన్నారు.

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు, పట్టణ ప్రముఖులు శ్రీ గోలి సత్యైబ్బాయి సభకు అధ్యక్షత వహిస్తూ "ఆంధ్రపత్రిక" ద్వారా శ్రీ శివలెంక శంభుప్రసాద్ చేసిన ప్రజాసేవ, "భారతి" ద్వారా ఆయన చేసిన సారస్వత సేవ జన్మ జన్మాలకు మరవు రానివి అన్నారు.

ఆ పుణ్య పురుషుని ప్రథమ వర్ధంత్యుత్సవాన్ని జరిపిన ఈ గ్రంథాలయంఅధికారి శ్రీ వి. ఆర్. పి. నారాయణరాజును శ్రీ సత్యైబ్బాయి అభినందించారు.

ప్రారంభంలో లైబ్రేరియన్ శ్రీ వి. ఆర్. పి. నారాయణరాజు స్వాగతం పలికారు.

## పామర్రులో

పామర్రు, జూన్ 10: భారతీ సమితి ఆధ్వర్యమున కృష్ణా జిల్లా పామర్రులో ఆంధ్రపత్రికసంపాదకుడు శ్రీ శివలెంక శంభుప్రసాద్ గారి ప్రథమ వర్ధంతి సభ జరిగింది. శ్రీ షెక్ అహమ్మద్ సాహెబ్ సభాధ్యక్షత వహించారు.

శ్రీయుతులు శరణు రామస్వామి చౌదరి కోన ఆది నారాయణవర్మ, త్రిపురమల్ల లక్ష్మయ్యగుప్త, డాక్టరు ఎ. ఎస్. రావు, చలసాని లక్ష్మీనారాయణవర్మ— కొత్త భావయ్య చౌదరి పంపిన సందేశములను శ్రీ కోగంటి దుర్గామల్లికార్జున కవి చదివారు. శ్రీ శంభుప్రసాద్‌గారు శాంతస్వభావులు. దీర్ఘదృష్టి గలవారు. ఆంధ్రపత్రికా కార్యాలయంలోని ఉద్యోగుల ప్రశంసలందుకొన్నారు. ఇదియే వారి గొప్పదనానికి నిదర్శనమని శ్రీ దుర్గామల్లికార్జున కవి ప్రసంగించారు. సత్యగుణ ప్రధానంగల వారిలో శ్రీ శంభుప్రసాద్‌గారొకరు. మంచి రచయిత. నిరాడంబరులని శ్రీ దిట్టభట్టి పూర్ణచంద్రరావులన్నారు. శ్రీ ఘంటసాల నీప్పయ్య, శ్రీ తాడిసెట్టి వీరాంజనేయులు ప్రసంగించారు.

## కురుమద్దాలిలో

కురుమద్దాలి, జూన్ 10: కృష్ణా జిల్లా కురుమద్దాలిలో భారతీ సమితిఆధ్వర్యంలో ఆంధ్రపత్రిక సంపాదకులు, కీ. శే. శ్రీ శివలెంక శంభూప్రసాద్‌గారి ప్రథమ వర్ధంతి సభ జరిగింది. శ్రీ పూలగుంటవెంకటరత్నం అధ్యక్షత వహించారు.

శ్రీ శంభూప్రసాద్ నిగర్వి అని, నాగేశ్వరరావు పంతులు గారి అడుగుజాడలలో నడిచిన వ్యక్తి అని, యితరులను ఆశ్రయించి ఎదుగనిస్వతంత్రులని, దేశ సేవ, సాహితీసేవ చేసిన మహావ్యక్తి అని శ్రీ కుదుమద్దాలి రామజోగేశ్వరరావు తమ ప్రసంగంలో పేర్కొంటూ జోహారులు అర్పించారు.

శ్రీ శంభూప్రసాద్ ఆంధ్రపత్రికను అభివృద్ధిలోకి తెచ్చిన వ్యక్తి అని శ్రీ గుళ్ళపల్లి రామబ్రహ్మం పేర్కొన్నారు.

యదార్థాన్ని ప్రజల ముందుంచడానికి ప్రయత్నించారని, నిర్భయంగా జీవితాన్ని గడపిన దేశాభిమాని అని శ్రీ మాతక్కి మోహనరావు జోహారులు అర్పించారు. పత్రికా నిర్వహణలో శ్రీ శంభుప్రసాద్ సమర్థులని, అనూయాద్వేషాలు లేని వ్యక్తి అని శ్రీ కోగంటి దుర్గామల్లికార్జున కవి పేర్కొన్నారు.

శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

## నక్సలైట్ నాయకుడు శ్రీ శర్మ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశ్వనాథపేట, జూన్ 10 : ప్రముఖ నక్సలైట్ నాయకుడు ఐ. మల్లికార్జునశర్మ అనే యీయనను, హుజూరాబాద్ తాలూకా గారెడిపల్లి పోలీసు స్టేషనులో శ్రీ కె. సీతారామయ్య పట్టుపట్టారు. శ్రీ మల్లికార్జునశర్మ వరంగల్ ప్రాంతీయ కళాశాలలో బి. ఇ. విద్యార్థి.

హత్య, దోపిడీలకు సంబంధించిన పెక్కు నేరాలతో ఇతడికి సంబంధం కలదని ఆరోపించబడి. ది. ఇతడి వద్ద మూడు నాటు బాంబులను, సల్పర్ పాటాన్‌ను, కొన్ని గాజు ముక్కలను పోలీసులు కనుగొని స్వాధీనపరచుకున్నారు.

ఈ నక్సలైట్ విద్యార్థి నాయకుడు పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫొల్కిడ్ అనే గ్రామంలో ప్రవాసంలో వున్నాడని పోలీసులు చెప్పారు.

1971 నవంబరు 20 న తేదీన కుంట్రయ్య, నారాయణ అనే వ్యక్తులతో కలసి కొంత్రపోల్ పోలీసు పటేల్ నూకల వీరారెడ్డిని హత్య చేయడంలో తనకు కూడా బాధ్యత కలదని శ్రీ శర్మ ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. రాష్ట్ర నక్సలైట్ నాయకుడు శ్రీ కె. జి. సత్యమూర్తి ఉత్తర్వు పై ఈ హత్య జరిగినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో నక్సలైట్‌కుట్ర కేసులతోను, 1970 లో జనగాన్‌లో జరిగిన దాడితోను శ్రీ శర్మకు సంబంధం కలదని భావించబడుతున్నది.

చికిత్స నిమిత్తం ముషీరాబాద్ జైలు నుంచి గాంధి ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా జ్యుడిషియల్ కస్టడీనుంచి ఇతడు తప్పించుకున్నట్లు పేర్కొనబడింది. ఈ నక్సలైట్ విద్యార్థి నాయకుని ఆరెస్టు చేసిన వారికి ప్రభుత్వం బహుమతి ఇవ్వగలదని ఇదివరకే ప్రకటించింది.

## కుమారమంగళం శ్రాద్ధ కర్మ

### రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల హాజరు

న్యూఢిల్లీ, జూన్ 10: మే 31 వ తేదీన ఢిల్లీ నడ్డ జరిగిన బోయింగ్ విమాన ప్రమాదములో మరణించిన ఉక్కు శాఖామంత్రి సురేంద్ర మోహన్‌కుమారమంగళం శ్రాద్ధ కర్మ నేటి ఉదయం ఆయన నివాసంలో బ్రహ్మసమాజ విధులననుసరించి జరిగింది. పలువురు మిత్రులు,అభిమానులుహాజరైనారు.

శ్రీ కుమారమంగళం చిత్తరువును ఒక వేదికపై వుంచారు ఆయనకు పుష్పాంజలి ఘటించబడింది. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఖుతర మంత్రులు అధికారులు దవుత్య ప్రతినిధులు కూడా వచ్చారు.

వేద పఠనంతో కర్మ ప్రారంభమైంది' ఉపనిషత్‌లు కురల్ బైబిల్ ఖురాన్ గురునానక్ వ్రాసిన భజన తమిళ కవి సుబ్రమణ్య భారతి వ్రాసిన భజన టాగూర్ పద్యాలు పఠించబడ్డాయి. ప్రభాస్ మజుందార్ వ్రాసిన పద్యాలను శ్రీమతి గాంధి చదివారు కుమారమంగళం కుమారుడు రంగరాజన్ తన తండ్రి జీవిత చరిత్ర చదివి తమ తండ్రికి యివ్వవైన పద్యాన్ని చదివారు.

## విజయవాడలో కేంద్ర ఉద్యోగుల సభలు

# కనీసావసరాల ప్రాతిపదికతో వేతనాల ఆవశ్యకతపై చర్చ

విజయవాడ, జూన్ 10: ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఉద్యోగుల కార్మికుల సమాన్య సమావేశాలు విన్న ఉదయం స్థానిక మాంటిస్సోరి స్కూలు ఆవరణలో శ్రీ ఆచార్య అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశానికి ఆంధ్రదేశంనుంచి మాత్రమే గాక సోదర రాష్ట్రాలయిన కేరళ, మైసూరు, తమిళనాడులనుంచి మొత్తం 450 మంది ప్రతినిధులు హాజరైనారు.

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ సంస్థ జాతీయ నాయకులు, కేంద్ర సంస్థలయిన జీవిత భీమా, బ్యాంకులు, రైల్వేలు, ముద్రణవాటి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు కూడా హాజరైనారు.

శ్రీ ఎన్. జె. అయ్యర్ సమావేశాన్ని ప్రారంభించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. ఎస్. ప్రసాదరావు స్వాగతం చెప్పారు.

శ్రీ అయ్యర్ మాదవ వేతన సంఘం నివేదికలోని లోపాలను ఎత్తి చూపారు. కేంద్ర ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని కోరారు.

సి. ఐ. టి. యు. నాయకులు శ్రీ నండూరి ప్రసాదరావు కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నది అని విమర్శించారు. సి. ఐ. టి. యు. కనీస వేతనం అవసరము ప్రాతిపదికపై ఉండాలన్న ఉద్యమానికి పద్దలు ఇస్తుంది అని ఆయన ప్రకటించారు.

సమాన్య కన్వీనరు శ్రీ ఎల్. దామోదరరావు నివేదిక సమర్పించారు. మధ్యాహ్నం జరిగిన సభలో కనీస అవసరాల ప్రాతిపదికపై జీతాలుండాలి మున్నగు కోర్కెల సాధనకై అనుసరించదగు కార్యక్రమముపై నాయకులు చర్చించారు. శ్రీయుతులు నాయర్ (ఆడిట్) శివరాం (సి. అండ్ టి. ఆడిట్), హనుమంతరావు (ఎల్. ఐ. సి.), పి. పి. రాజు, ఎన్. ఎస్. మూర్తి, కృష్ణమూర్తి ప్రభృతులు తమ అభిప్రాయాలను తెలిపారు. కోర్కెల సాధనకై కార్యక్రమం మీద ఒకటి, సంస్థ అభివృద్ధికై మరొకటి రెండు తీర్మానాలను చేశారు.

నాయకులంతా మూడవ వేతన సంఘం సిఫార్సుల పట్ల కార్మికులకు ఉద్యోగులకు అందరికీ అసంతృప్తి ఉన్నదనీ, వారు అందోళనకై ఉద్యుక్తులవుతున్నారని వివరించారు.

## కొత్త పద్ధతిలో బడ్జెటు తయారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10 కొత్త తరహా వర్గీకరణ పద్ధతి ప్రకారం 1973—74 బడ్జెట్‌ను, సవరించిన అంచనాలను, పోయిన సంవత్సరం పద్దులను తయారుచేయటం జరుగుతుందని గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు తెలియజేశారు.

గత గురువారంనాడు రాష్ట్రప్రభుత్వ కార్యదర్శులు, శాఖల అధిపతుల సమావేశములో ఆయన ప్రసంగించారు. వచ్చే సంవత్సరం బడ్జెట్ తయారు చేసేటప్పుడు కొత్త పద్ధతిని అనుసరించటం గురించి వివరించటానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, రెవిన్యూ బోర్డు సభ్యులు కూడా పాల్గొన్నారు.

కొత్త పద్ధతి ప్రకారము పద్దులలో అయిదు వర్గీకరణలు ఉంటాయి. అవి రంగాలు, కార్యక్రమాలు, విధులు, పథకాలు, పరికరాలు.

పరిపాలన సంస్కరణల సంఘం ఈ కొత్త పద్ధతిని సిఫార్సు చేసింది.

## తిరుపతి సభలో శ్రీ సరీన్ ప్రకటన

# పారిశ్రామిక, వాణిజ్య వాటికల అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు

తిరుపతి జూన్ 10 : రాష్ట్రంలోని పారిశ్రామిక వాటికలు, వాణిజ్య వాటికలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాల అభివృద్ధి కోసం త్వరలోనే ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. పి. సరీన్ విన్న యిక్కడ ప్రకటించారు.

పారిశ్రామిక వాటికలలో రోడ్లనిర్మాణం విద్యుచ్ఛక్తి నీటిసౌకర్యాల కల్పన మొదలయిన పనులు ఈ సంస్థ చూస్తుంది.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలో నిరుద్యోగులయిన సత్యభ్రదులకు ప్రత్యేక ఉపాధి పథకం క్రింద అనుమతి పత్రాలు యివ్వడానికి పరిశ్రమల శాఖ ఏర్పాటు చేసిన సభలో శ్రీ సరీన్ విన్న ప్రసంగించారు.

రాష్ట్రంలో 1973—74 సంవత్సరంలో 24 వేల మందికి ఉపాధి కల్పించడానికి ఉద్దేశించిన ప్రత్యేక పథకాలను చేబట్టడానికి 6 కోట్ల రూపాయలు కేటాయించబడినాయని శ్రీ సరీన్ తెలిపారు. నిధులు కేటాయింపు అవేది ముఖ్యంకాదని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ వారు పథకాలను సిద్ధం చేసినట్లయితే ప్రభుత్వం వాటిని చేబట్టి నిధులను కేటాయించగలదని ఆయన తెలిపారు.

చిత్తూరు జిల్లాలో 276 మంది అవ్వాసాశ్రీ పారిశ్రామికులకు ప్రత్యేక ఉపాధి పథకం క్రింద సహాయం లభిస్తున్నదని దేశంలో ఇంత ఎక్కువ మందికి సహాయం లభించిన జిల్లాలలో చిత్తూరు జిల్లా మొదటిదని ఆయన అన్నారు.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ స్వాగతం పలికారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వరియుప్పన్ స్టేట్ బ్యాంకు అధికారి శ్రీ శాస్త్రి కూడా మాట్లాడారు.

## దుర్భిక్ష నివారణ కృషి జూన్ ఆఖరులోగా పూర్తి

శ్రీ సరీన్ ఆ తర్వాత వెలిగిరులతోమాట్లాడుతూ రాష్ట్రంలో 50 కోట్ల రూపాయల ఖర్చుతో చేబట్టిన దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు జూన్ నెలాఖరు నాటికిపూర్తి కాగలవని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు పని 1977 నాటికల్లా పూర్తి చేయ గలనని ఏర్పాటు జరుగగలదని ఆయన తెలిపారు.

## "సమైక్య వాదుల్లో విభేదాలు క్లిష్టమైనవికావు"

### పరశురామానాయుడు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ ఎడుర్కొంటున్న రాజకీయ సమస్య పరిష్కారం విషయంలో రాష్ట్రంలోని సమైక్యతావాదుల వివిధ వైవిధ్య అభిప్రాయాలు వెలుబుచ్చినందుకు వారిలో చీలికలు ఏర్పడినట్లుగా చెప్పడం సబబుగా లేదని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ ప్రజాస్వామ్య వాదులు శాసన సభాపక్షం నాయకుడు శ్రీ పీతాని పరశురామానాయుడు నేడిక్కడ విమర్శించారు.

శ్రీ పరశురామానాయుడు ఒక పత్రికా ప్రకటనలో సమైక్యతావాదులలో ఏవైనా భేదాలు వున్నా, అవి అధిగమించలేనంతటి క్లిష్టమైనవిగా తాను భావించడం లేదని చెప్పారు. సమైక్యతకు అవరోధంగా వున్న చిక్కులన్నింటిని తొలగించుకోవాలనే నిర్ణయాన్ని ఒక్కరి అందరూ అవలంబిస్తున్నారు. మిగిలిన విషయాలు చాలా సులువుగా పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.

ఉద్యోగాల విషయంలో రాజధానికి ప్రాంతం ధించి నంత మట్టుకు ఎటువంటి పరిమితులు వుండరాదనే విషయాన్ని అందరూ అంగీకరించారనీ విద్య విషయంలో అందరికీ సమాన అవకాశాలు కలిగించే కేంద్ర విశ్వవిద్యాలయం రాజధానిలో నెలకొల్పబడునని ఆయన సూచించారు.

జిల్లాల విషయంలో తహశీల్దార్ పదవి ఉద్యోగాలను ప్రాంతీయీకరించి వచ్చునని, ప్రాంతీయ సంఘం విషయంలో విద్యా, ఉద్యోగాలకు సంబంధించిన పాక్కులు తీసివేయాలా లేదా, తీసివేస్తే దాని ప్రయోజనం ఎంతవరకు ఉంటుంది. అనే సందేహాల విషయంలో కూడా అందోళన చెందకుండా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనుకోవచ్చునని ఆయన అన్నారు. హైదరాబాద్ ఆదాయం విషయంలో కూడా అదే విధంగా అంగీకారానికి రావచ్చని చెప్పారు.

## భూమి తనఖా బ్యాంకి సిబ్బంది సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకి కేంద్ర కార్యాలయం (హైదరాబాద్)లోను బ్రాంచి కార్యాలయాలలోను సిబ్బందిసమ్మె 6వ రోజుగా నిన్న కూడా కొనసాగింది. సిబ్బంది నిరాహార దీక్ష 3వ రోజుగా నిన్న కూడా జరిగింది. నిన్నటి నిరాహారదీక్షలో శ్రీయుతులు డి. కె. డి. ప్రసాద్ జి. మహేందర్ టి. ఈశ్వరయ్య జె. జంగయ్య పాల్గొన్నారు.

సమ్మెమూర్తిగా నిజమైనంతమంది సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. కె. డి. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు మరియు మద్రాసు ప్రజల పిలుపు మన్నించి రాక !

కవిరాజ్ పండిట్

దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని సంప్రదించండి.

## వసతి కావలెను

పబ్లిక్ రంగములో గల ఒక బృహత్ సంస్థకు, బ్రాంచిఆఫీసుకు మరియు గెస్టు హౌస్‌కుగాను హైదరాబాద్‌లో వసతి కావలెను.

కనీస అవసరాలు 4 లేక 5 బెడ్‌రూములు– అటాచ్‌డ్ బాత్ అండ్ టాయిలెట్‌తోనూ, 2 హాల్సు లేక పెద్దలోగిలి, డ్రాయింగ్‌కమ్ డైనింగ్‌రూములు, సర్వెంటు క్వార్టర్సు, గారేజి మరియు తగినంత పార్కింగ్‌స్పేస్ వుండవలెను. భవనము చక్కగా నిర్మింపబడి, సముచితమైన, పరిసరములలో ఉండవలెను. హోటల్సు రెస్టారెంట్లు, టూరిస్టాంతు, బస్‌స్టాండులకు సమీపంలో ఉండవలెను. భవనము 1973 జులై / ఆగస్టు మాసములలోపు లభించవలెను.

ఆసక్తిగల పార్టీలు పూర్తి వివరములతోనూ, కోరుతున్న అద్దెను తెలుపుతూ 15 రోజులలోగా వ్రాయవచ్చును.

బాక్సు నెం 1551,
C/O ఆంధ్రపత్రిక, విజయవాడ–520003


ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సూచన

# రాష్ట్ర 5వ ప్రణాళికకు 4వ ప్రణాళిక పెట్టుబడికి రెట్టింపు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10 : అయిదవ ప్రణాళికలో విద్యుదుత్పత్తికి కేటాయించే మొత్తంగాక, ఆంధ్రప్రదేశ్‌కు నాల్గవ ప్రణాళిక పెట్టుబడి అయిన 480 కోట్లరూపాయలకు రెట్టింపు మొత్తాన్ని కేటాయించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం సూచించింది.

కేంద్ర ప్రభుత్వం 5వ ప్రణాళిక పథకాలను 1973 సెప్టెంబర్ ఆఖరునాటికిఖరారు చేయగలదని భావించబడుతున్నదని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

విద్యుదుత్పత్తిని కేంద్రరంగంలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని ఆయన అన్నారు. ప్రతి ప్రణాళికలోను ఉత్పత్తిశక్తిని రెట్టింపు చేయవలసి వచ్చేటంతగా విద్యుచ్ఛక్తి గిరాకీ పెరుగుతున్నదని ఆయన తెలిపారు.

5వ ప్రణాళికలో విద్యుదుత్పత్తి నిమిత్తం 350 కోట్ల రూపాయలు కేటాయించవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన అన్నారు.

కనీస అవసరాల కార్యక్రమం, సాంద్ర ఉపాధికల్పనా కార్యక్రమాలు, ఉత్పత్తి ప్రాధాన్యం గల లేదా ప్రాతిపదిక వ్యవస్థకు చెందిన పథకాల క్రింద, విద్యుత్ ఉత్పత్తి నవో 5వ ప్రణాళికకు 15 వందలకోట్ల రూపాయలు సమకూర్చవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన తెలిపారు.

ఆదాయాల పునఃపంపిణీ విధానంవల్ల గిరాకీ చెప్పుకోదగ్గంతగా పెరగగల వ్యావసాయిక వస్తువుల ఉత్పత్తి పెంపుదల కృషికి అయిదవ ప్రణాళికలో ప్రాధాన్య మివ్వబడుతుందని, ఆహారధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, చెరకు, ప్రతి గిరాకీ పెరగగల అవకాశాలు ఉన్నవని ఆయన వివరించారు.

సాగులో గల భూమిని పెంచేందుకు అంతగా అవకాశం లేనందున, ఎకరానికి ఉత్పత్తి శక్తి పెంపుదలకు ప్రాధాన్య మివ్వబడుతుందని ఆయన చెప్పారు. వ్యవసాయోత్పత్తి నిరంతర పెరుగుదలకు నీలుకల్పించేందుకుగాను, నీటిపారుదల సదుపాయాల పెంపుదల, ఈ సదుపాయాలు గల ప్రాంతంలో నీటి వినియోగం మెరుగుదల, పెట్టుపాగు పద్ధతులమెరుగుదలకు కృషి జరుగుతుంది. అనావృష్టికి తట్టుకుని నిలబడగల రకాలను రూపొందించడానికి కూడా ప్రయత్నం జరుగుతుంది.

చిన్న, సన్న రైతుల సమస్యను మెరుగుగా పరిష్కరించేందుకు, కమతాలపై పరిమితులను ప్రవేశపెట్టడంవల్లదాని ఫలితంగామిగులు భూములను పంపిణీ చేయటంవల్ల ఎదురయ్యే పరిస్థితిని ఎదుర్కొనేందుకు, పరపతి, ఉపకరణాల సరఫరా విషయంలో వ్యవస్థా సంబంధమైన మార్పులు చేయబడతాయని అధికార ప్రతినిధి వెల్లడించారు.

అగ్రో–ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అయిదవ ప్రణాళికా కాలంలో చిన్న, సన్న రైతులకు ఎంపిక చేసిన కేంద్రాలలో పరనాగళ్లు, ట్రాక్టర్లు వంటి పెద్ద, పదుపాయాలను సమకూర్చవలసి ఉంటుందని ఆయనచెప్పారు. ఇవిగాక నీటిపారుదల శక్తిని అభివృద్ధి చేయడానికి, గొట్టపుబావుల తవ్వకానికి కార్పొరేషన్ ప్రాధాన్యమివ్వవలసిఉంటుందనిఆయనఅన్నారు.

నిర్వహణా అవసరాల నిమిత్తం నీటిపారుదల, వ్యవసాయశాఖల సమన్వయం పటిష్టం చేయబడుతుందని ఆయన వెల్లడించారు. నీటివిడుదల, ప్రవాహం నిలుపుదల, నీటి వినియోగం క్రమంగా సమన్వయపరచేయడుకునాను పంట ప్రణాళికలు, వ్యవసాయ వ్యాపార దృష్ట్యా ఈ రెండుశాఖలు ప్రతి సంవత్సరం సంభాషణలు జరపవలసి ఉంటుందని ఆయన వివరించారు.

అయిదవ ప్రణాళికలో రాష్ట్ర పాల గ్రిడ్ రూపొందించడానికి కృషి జరుగుతుందని, యిది పాలశీతలీకరణ కేంద్రాలు, పాల నుంచి ఉత్పత్తులకు కర్మాగారాల వ్యవస్థను యిది సమకూర్చగలదని ఆయన వెల్లడించారు.

రాష్ట్రం అంతటికీ పాంధర నిర్మలీకరణకి సంబంధించి ఒకే విధానం అనుసరించబడుతుందని, ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షిస్తూ ప్రైవేటు– పబ్లిక్‌రంగాల మధ్య పోటీ, సమకూర్చడం దీనికి అవసరమని ఆయన అన్నారు.

## గార్డుల ఆందోళన ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూన్ 10: రేపటినుంచి జరుపదలచుకొన్న నిబంధనల మేరకు పని ఆందోళనను ఉపసంహరించాలని భారతీయ రైల్వేల గార్డులు నిర్ణయించినట్లు రైల్వే బోర్డు ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

## బలూచిస్థాన్‌లో 4 డివిజన్ల సేన

### వలీఖాన్ ప్రకటన

ఇస్లామాబాద్, జూన్ 10: పాకిస్థాన్ సైన్యంలోని 12 డివిజన్‌లలోను 4 డివిజన్లు మంత్రి, మెంగల్ తెగలవారి అరాచక చర్యలను అణచివేయడానికి బలూచిస్థాన్‌లో ఉన్నవని ప్రతిపక్ష నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ పేర్కొన్నారు.

గస్తీ విధి నిర్వహణలో ఉన్న ఎనిమిదిమంది సైనికులను అజ్ఞాత వ్యక్తులు చంపివేసిన తర్వాత, రెండు వారాల కిందట సేనలు ఆ ప్రాంతానికి పంపబడ్డాయని ఆయన తెలిపారు.

సైనిక బలగాల చర్యల పరిమాణం గురించి అధికారులు యింతవరకు ఏమీ చెప్పలేదు. సైన్యం యింతవరకు ఒక్కసారికూడా కాల్పు జరపలేదని సైనిక అధికారులు తెలిపారు.

బలూచిస్థాన్ రాజధాని అయినా క్వెట్టా నుంచి తిరిగి వచ్చిన అధ్యక్షుడు భుట్టో ప్రత్యేక కార్యదర్శి శ్రీ రఫీరజా మరి గిరిజన ప్రాంతంలో సైనిక కార్యకలాపాలు "శాంతి కాలపు చర్య"ని పేర్కొన్నారు.

కాని గిరిజన నాయకులు క్వెట్టాలోని గవర్నర్ భవనం వద్ద లాంచన పూర్వకంగా లొంగిపోయినట్లు చూపించే చలనచిత్రాన్ని పాకిస్థాన్ టెలివిజన్ ఈ వారం ప్రసారం చేస్తున్నది.

ఇప్పుడేమంటావు? ఎలావుందంటావు?
రసిక ప్రేక్షక హృదయాలలో పదే పదే
ప్రతిధ్వనించే మధుర ప్రణయగాథ



నేడే చూడండి!
మల్లమ్మకథ
సంజీవి
లక్ష్మి పిక్చర్స్

నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో
రజతోత్సవం జరుపుకున్న
విజయ, సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) కృష్ణమనకలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు
NVKR నవయుగ

ఖారత దేశము యొక్క పెద్ద ఫ్యాన్ ఉత్పత్తిదారులు
ఇప్పుడు మీకు సమర్పిస్తున్నారు.
తిరు
డిప్లొమాట్
దాని తరగతిలోని ఏ ఇతర ఫ్యాన్ కన్నాకూడా ధర రు. 30/- తక్కువ



మీరు పెట్టే ఖర్చు తక్కువ...పొందే ఫలితం ఎక్కువ
* ఆధారపడ దగినది
* అందమైన స్టైలు
* గాలి బాగా ఇస్తుంది, పనంతైన చల్లదనం
* చక్కగా పనిచేసే అధిక-శక్తి కల్గిన మోటర్
చల్లదనానికి చాల పేరు
తిరు నే కొనుక్కోండి–దాన్ని మించిన పంకా లేదు
CHAITRA-JEW-9 TEL

ప్రతి సర్వీసు స్టేషనులోను ఏదో ఒక విశేష సదుపాయం తప్పక వుంటుంది.
కాని ఎక్కువమంది ఖాతాదార్లని ఆకర్షించడంకోసం చేసే ప్రత్యేక సదుపాయాలని సమకూర్చడం ఎల్‌జి పరికరాలవల్లే సాధ్యమవుతుంది

మరియు ఎల్‌జి విశేష సదుపాయాల నివ్వడంలో 4 విధాలుగా సహాయపడుతుంది.
నాలుగు విధాల ఎల్‌జి సర్వీసు
- రోజంతా శక్తివంతంగా పనిచేస్తుంది
- వైశిష్ట్యమునిస్తుంది
- సర్వీస్ స్టేషనుకు అవసరమైన పరికరాలు సమస్తమూ లభిస్తాయి
- లాభసాటియైన పెట్టుబడి.

కార్ వాషర్లు, హైడ్రాలిక్ లిఫ్టులు, అధిక పీడన లూబ్రికేటింగ్ పరికరాలు మరియు ఆటోమేటిక్ కంప్రెషర్లు మొదలైన మా సర్వీస్ స్టేషన్ పరికరాలను గురించి వివరాలు కావాలంటే మాకు వ్రాయండి. మా సచిత్ర ప్రచురణను ఉచితంగా పంపగలము.

ELGI
ఎల్‌జి ఎక్విప్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
"ఇండియా హౌస్", ట్రిచి రోడ్
కోయంబత్తూరు 641018




బ్రాంచి ఆఫీసులు: మద్రాస్: 24/6 పాంథియన్ రోడ్, ఎగ్మూరు, మద్రాస్ 8. కలకత్తా: 30, చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా 12. బెంగళూరు: 3/21 మిల్లర్స్ టాంక్ బండ్ రోడ్, కావేరియప్ప లేఔట్, బెంగళూరు 10. సికింద్రాబాదు: 7-2-400/401 మిషన్ మార్కెట్ పిఠి, అశోక్‌నగర్, సికింద్రాబాదు 3.
డిస్ట్రిబ్యూటర్లు: అన్వర్ హౌస్ అండ్ కంపెనీ లిమిటెడ్, కమర్షియల్ హౌస్, వర్లి నాకా, బొంబాయి 18. సర్వీస్ ఎక్విప్‌మెంట్ కంపెనీ, 15 లాన్స్‌డౌన్ మార్గ్, కోల్‌కతా 1. ఆన్లర్స్ మోటార్స్ (ప్రైవేట్) లిమిటెడ్, పి.టి. రోడ్, గౌహతి, అస్సాం. మిట్టరాయ్ అండ్ కంపెనీ లిమిటెడ్, ఝుంఝా, గోవా. మదురై టూల్స్ అండ్ మెషినరీ కంపెనీ, మదురై. అసోసియేటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, త్రివేండ్రం, కొల్లం, కోట్టయం, ఎర్నాకుళం మరియు కాలికట్. బిక్స్‌బ్రదర్స్ ఏజన్సీస్, 2396/1 మకరివాడ్, రిలీఫ్ రోడ్, అహమ్మదాబాద్ 1. సోనా ట్రేడింగ్ కార్పొరేషన్, కమ్లాభవన్, 3 హౌస్ ఆఫ్ గంజ్, ఇంధోర్ (ఎం.పి.). ఇండస్ట్రీస్ కార్పొరేషన్, 7 వెస్ట్రన్ మార్కెట్, న్యూ కేపిటల్, భువనేశ్వర్.
ELGI/7419

ఇసుక భూమిలో సస్యక్షేత్రము




ఇసుక భూములలో నీరు నిలువదు. అంతేకాక, నీటితోపాటు వేసిన ఎరువు కూడ పైరు కందకుండపోవును. కావున, ఇవి ఇంతవరకు సేద్యయోగ్యములు కావు.

కాని, ఇప్పుడు సిమెంట్ సహాయముతో అట్టి భూములను సస్యశ్యామలము చేయవచ్చును. ఇసుక భూమిపై 5 శాతము సిమెంట్ కలిపిన మట్టిని ఒక పొర వేసిన, పెట్టిన నీరు, వల్లిన ఎరువు లోపలికి పోవు పొరపై పరచిన మట్టిలో ఎట్టి పైరైన పండించవచ్చును.

KCP సిమెంటు
– వ్యవసాయములో ఒక కొత్త అధ్యాయము ప్రారంభించినది.

ది కె.సి.పి.లిమిటెడ్.
వారిచే ప్రకటించబడినది.
తదితర వివరములకు: ది సిమెంట్ సర్వీస్ బ్యూరో
1, ఎల్డామ్స్ రోడ్, మద్రాసు-18. ఫోన్: 445799
వారిని సంప్రదించండి.


కృష్ణా జిల్లాలో

## తొలకరివానలు: మెట్టప్రాంతాలలో వ్యవసాయ కార్యక్రమాలు

బందరు, జూన్ 10 : కృష్ణాజిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల మెట్టు ప్రాంతాలలోని రైతులకు ఎక్కువ ఉపయోగం జరిగినట్లు తెలుస్తున్నది. పొగాకు మిర్చి జొన్న పెసర పైరులు చేయడానికి వ్యవసాయ కార్యక్రమాలు వారు ప్రారంభించారు.

డెల్టా ప్రాంతంలో రైతులు నారుమళ్లు పెంచుతున్నారు. కాలువలకు నీరు వదలగానే శేతనారురుళ్లు కూడా పోస్తారు.

నందిగామ తిరువూరు కంచికచర్ల మొదలైన మెట్టు ప్రాంతాలకు విత్తనాల సప్లయికి వ్యవసాయశాఖవారు ఏర్పాటు చేస్తున్నారు.

నారుమళ్ల పెంపకానికి రైతులకు అవసరమైనంత సప్లయి చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు అందినట్లు తెలుస్తున్నది.

---o:o---

## విజయవాడలో భారీ జల్లులు

### విద్యుత్ ప్రసారానికి అంతరాయం

విజయవాడ జూన్ 10 : విజయవాడలో గత రాత్రి పెద్దగాలి దుమారం వచ్చింది. ఆ తరువాత పెద్దవానజల్లులు పడ్డాయి.

పట్టణమంతా విద్యుత్ ప్రసారం ఒక్కసారిగా బంద్ అయిపోయింది. చీకటిమయమయింది. తర్వాత కొన్ని ప్రాంతాలకువిద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది. కొన్నిప్రాంతాలకు రాత్రి ఒంటి గంటవరకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదు.

---o:o---

## నడిగూడెంలో పెద్ద చోరీ

### రు. 36 వేల విలువగల నగలు, డబ్బు అపహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: ముదిగొండ పరగణా నడిగూడెంలో [illegible] వారి యణ లనే వ్యక్తి, ఇంట్లో పనిచేయుచున్న బంగారు దండి సుమారు రు. 36 వేల విలువగల నగలు, డబ్బు అపహరించుకుపోయారు. ఈ బందిపోటు దొంగలు నారాయణను, ఆయన భార్యను కొట్టారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ గ్రామములో పలురుబడి గల [illegible] వ్యక్తి 17 మంది గల ముఠాను ఏర్పరుచుకొని ఇంటి పోటుతనాలకు వారిని ఉసిగొల్పుతున్నట్లు తెలుస్తున్నది. [illegible] ఇటీవల [illegible] వారి పేరుమీద వారిని పంపించినట్లు తెలుస్తున్నది.